



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11  సంచిక : 303  పేజీలు : 8+8  ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి  మంగళవారం 8 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# 60 మంది మహిళల్ని ఎమ్మెల్యేలుగా చేస్తా





- నేను మరో 10 టికెట్లు ఎక్కువే ఇస్తా
- ప్రతి తల్లీ రెండు మొక్కలు నాటాలె
- టీచర్స్ అటెండెన్స్ బాధ్యత మహిళలకే
- అటవీశాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం
- వన మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** త్వరలోనే మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోల 50 మంది మహిళలకు ఎమ్మెల్యేలుగా అవకాశం వస్తుందని అన్నారు. తాము మరో పది మందికి అదనంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. చట్టసభలో మహిళల సంఖ్య 60 చేరుతుందని అన్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాల యంలో ఏర్పాటు చేసిన వనహోత్సవం కార్యక్రమంలో సీఎం మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మట్లాడుతూ.. వన మహోత్సవం మంచి కార్యక్రమమని అన్నానరు. ప్రతి తల్లీ రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అమ్మ ఒడిలోంచి ఏది ఇచ్చినా దానికి రక్షణ ఉంటుందని సీఎం అన్నారు.
ఇంట్లో పిల్లలను పెంచడంలో నైపుణ్యం ఉన్న మహిళలు పెరట్లో ప్రతి ఏటా రెండు మొక్కలు నాటితే వాటికి సంపూర్ణంగా రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. బడిలో పిల్లల అటెండన్స్ తీసుకునే బాధ్యత టీచర్లకు ఉంటే, టీచర్ల అటెండెన్స్

వివరాలు 2లో..

## మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్



- మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని రామచందర్ రావు డిమాండ్
- దాడులు కొనసాగితే టీ న్యూస్ అంతు చూస్తామని హెచ్చరిక
- తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయగా, అక్రమ కట్టడాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.మీడియా సంస్థలపై

వివరాలు 2లో..

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు



- మైనార్టీలకు అధిక ప్రయోజనాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు
- మేం బందీలుగా బతుకుతున్నామంటూ తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారని మంత్రికి గుర్తుచేసిన ఎంపీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి అస్వస్థత... ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు



- వంశీకి శ్వాస సంబంధిత సమస్యలు
- విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు
- కోలుకునేంత వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉండనున్నట్టు సమాచారం

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నేత, గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవే ట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు.

వివరాలు 2లో..

## గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

### కేటాయించిన శాఖలపై మంత్రి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



- గత పదేళ్లలో నాశనమైన శాఖలను తనకిచ్చారని ఆవేదన
- గొర్రెలు, బర్రెలతో తానేం చేయాలని సూటి ప్రశ్న
- ఇది తన అదృష్టమో, దురదృష్టమో అర్థం కావడం లేదన్న శ్రీహరి
- అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలపై కీలక ప్రకటనలు
- రాష్ట్రంలో కొత్తగా మూడు క్రీడా పాఠశాలల ఏర్పాటుకు హామీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా దెబ్బతిన్న శాఖలను తనకు అప్పగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన ఐదు శాఖలు అస్తవ్యస్తంగా

వివరాలు 2లో..

## కబడ్డీ ఆడిన మంత్రులు..

- కబడ్డీ ఆడిన తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి
- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం, శ్రీహరి పర్యటన
- స్థానిక మినీ స్టేడియాన్ని సందర్శించిన మంత్రులు
- క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు కబడ్డీ ఆడిన మంత్రులుద
- తెలంగాణ కీర్తిని క్రీడల్లో విశ్వవ్యాప్తం చేస్తామన్న మంత్రులు
- కబడ్డీ ఆడిన స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్, ఎండీ

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయ నాయకులు సాధారణంగా సభలు, సమావేశాల్లో కనిపిస్తుంటా రు. అయి తే, తెలంగా ణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కబడ్డీ కోర్టులో దిగి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పర్యటనలో భాగంగా వారు స్థానిక మినీ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా

## ఎమ్మెల్సీ కవితతో ఈటల రాజేందర్ కీలక అనుచరుడి భేటీ!!

- ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన మేడ్చల్ బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి
- వెంకట్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి జాగృతిలో చేరతారనే ప్రచారం
- ఇటీవల తెలంగాణ బీజేపీ చీఫ్ గా రాంచందర్ రావు నియామకం



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్‌కు చెందిన బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు గట్టి మద్దతుదారుగా ఉన్నారు. ఆయన ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో సమావేశం కావడం రాష్ట్ర

వివరాలు 2లో..

## ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు.సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు.

వివరాలు 2లో..

## దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలి... కేంద్రానికి అఖిలపక్ష ఎంపీల లేఖ

- దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలని ఎంపీల ఫోరమ్ తీర్మానం
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
- వివిధ పార్టీల ఎంపీలతో కూడిన బృందం ఈ మేరకు సంతకాల సేకరణ ప్రారంభించింది
- టిబెట్ ఆధ్యాత్మిక వారసత్వంలో చైనా జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఎంపీలు
- టిబెటన్ శరణార్థుల నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను ప్రదానం చేయాలని పలు పార్టీలకు చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించేందుకు ఆయనకు అవకాశం కల్పించాలని

వివరాలు 2లో..

## దానం నాగేందర్ ఢిల్లీ పయనం.. మంత్రి పదవిపైనే గురి!



- ఏఐసీసీ అగ్రనేతలతో భేటీ అయ్యే అవకాశం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా
- సీఎం సవాల్‌ను స్వీకరించాలంటూ కేటీఆర్‌కు హితవు

వివరాలు 2లో..

## ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది



- జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి
- మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి
- జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరమని వ్యాఖ్య
- న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్
- కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు.సోమవారం కేరళ పర్యటనలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఉప ఎన్నిక పరీక్ష

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.

**అన్ని పార్టీలూ...**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.

**మైనారిటీలూ ఎక్కువే...**

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**పనితీరును బేరీజు వేసుకునేందుకు...**

బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరెండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

# దానం నాగేందర్ ఢిల్లీ పయనం.. మంత్రి పదవిపైనే గురి!

తెలంగాణలో కేబినెట్ విస్తరణపై చర్చ ఊపందుకున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మంత్రి పదవిపై గట్టిగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. పార్టీ అధిష్టానాన్ని కలిసి కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

ఢిల్లీ పర్యటనకు ముందు, ఉదయం గాంధీభవన్‌లో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. తనకు మంత్రి పదవి వస్తుందా? లేదా? అనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను మాజీ మంత్రి కేటీఆర్ స్వీకరించాలని, దానిని వక్రీకరించడం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా దానం బీజేపీపై కూడా విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతలు తమ అంతర్గత సమస్యలను ముందుగా పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. ఎందరో బీసీ నేతలు అధ్యక్ష పదవిని ఆశించినా, దానిని ఓసీ వర్గానికి కట్టబెట్టారని ఆరోపించారు. కేంద్రమంత్రి హోదాలో కిషన్ రెడ్డి, తాను గెలిచిన సికింద్రాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రం ప్రకటించిన పసుపు బోర్డుకు కనీసం కార్యాలయం కూడా లేదని ఆయన విమర్శించారు.

ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో కొన్ని మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల మూడు పదవులను భర్తీ చేసిన అధిష్టానం, మిగిలిన వాటి భర్తీపై కసరత్తు చేస్తోంది. ఈసారి బీసీ, ఎస్సీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయా వర్గాల నేతలు కోరుతున్న నేపథ్యంలో, దానం ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# కబడ్డీ ఆడిన మంత్రులు..

అక్కడి క్రీడాకారులతో కలిసిపోయి వారిలో స్ఫూర్తిని నింపేందుకు స్వయంగా కబడ్డీ ఆడారు.

మంత్రులతో పాటు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాలాదేవి కూడా కబడ్డీ ఆడారు. మంత్రులు మైదానంలోకి దిగి కబడ్డీ ఆడటంతో అక్కడున్న యువ క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ స్థానంలోనిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పాటుపడతామని మంత్రులు పేర్కొన్నారు.

# మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మీడియా సంస్థలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీఎన్ కార్యాలయానికి భద్రత కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు. ఇకపై మీడియాపై గానీ, సామాన్య ప్రజలపై గానీ దాడులు చేస్తే ఊరుకునేది లేదని, వారి అంతు చూస్తామని హెచ్చరించారు. "మీడియా సంస్థలపై దాడులు చేస్తే ఖబడ్దార్... టీ న్యూస్ సంగతి చూస్తాం" అని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తామని, తమపై తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగానే ఎదుర్కొంటామని, దాడులు చేయబోమని స్పష్టం చేశారు.

అదే సమయంలో, పాతబస్తీలోని సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్మించిన అక్రమ కాలేజీ భవనంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భవనాన్ని కూల్చలేమని

ప్రభుత్వం చెప్పడంపై మండిపడ్డారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, మూసీ పరీవాహక ప్రాంతాల్లోని పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని, లేకపోతే ప్రజల పక్షాన బీజేపీయే ఆ పని చేస్తుందని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు.

# 60 మంది మహిళల్ని ఎమ్మెల్యేలుగా చేస్తా

- మొదటి పేజీ తరువాయి

తీసుకునే పనిని మహిళలకు ఇచ్చామని సీఎం చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చెప్పారు. మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి బాధ్యతను అప్పగించామని, దీంతోపాటు వెయ్యి బస్సులను మహిళా సంఘాలకు ఇప్పించి .. వాటిని ఆర్టీసీ హైర్ కు తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. 15 సంవత్సరాల వయస్సున్న వారు కూడా మహిళా సంఘాల్లో చేరేలా చట్టాలను సవరిస్తామని సీఎం వివరించారు. గత ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసిందని, ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదని విమర్శించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వేం నరేందర్ రెడ్డి. పీసీసీఎఫ్ సువర్ణ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు.

# గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని, వాటిని చూస్తుంటే ఇది తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదని అన్నారు. "పశుసంవర్ధక శాఖ మొత్తం గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇచ్చి నన్నేం చేసుకోమంటారు? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని మంత్రి శ్రీహరి నిరాశ వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

అంతకుముందు కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌తో పాటు, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

"కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

# ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

- మొదటి పేజీ తరువాయి

భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (%చీఖూూూ%) విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# ఎమ్మెల్సీ కవితతో ఈటల రాజేందర్ కీలక అనుచరుడి భేటీ!!

- మొదటి పేజీ తరువాయి

రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈటలకే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందని ఆయన ఆశించగా... అధిష్ఠానం అనూహ్యంగా రామచందర్ రావును ఎంపిక చేయడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురైనట్లు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారని, బీజేపీకి రాజీనామా చేసి తెలంగాణ జాగృతిలో చేరబోతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదివరకే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయగా, ఇప్పుడు వెంకట్ రెడ్డి బాటలో మరికొంతమంది నేతలు పార్టీని వీడతారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఆ పార్టీ హైకమాండ్ రాంచందర్ రావును నియమించడం తెలిసిందే.

# భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఉన్నత విద్యలో ముస్లింల సంఖ్య గణనీయంగా పడిపోయిందని తెలిపారు. భారతీయ ముస్లింల పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధ్వాన్న స్థితిలో ఉన్నారని, తరతరాల అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మెజారిటీ వర్గాల కన్నా ఎక్కువ ఏమీ కోరడం లేదని, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు.

## దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలి...

# కేంద్రానికి అఖిలపక్ష ఎంపీల లేఖ

- మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు. వివిధ పార్టీల ఎంపీలతో కూడిన 'అఖిలపక్ష భారత పార్లమెంటరీ ఫోరమ్ ఫర్ టిబెట్' ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాలు చేసింది. బీజేడీ రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ నేతృత్వంలోని ఈ ఫోరమ్‌లో బీజేపీ, జేడీ(యూ) వంటి పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలన్న డిమాండ్‌కు మద్దతుగా సంతకాల

సేకరణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు ఫోరమ్ కన్వీనర్ సుజీత్ కుమార్ తెలిపారు. టిబెట్ ఆధ్యాత్మిక వారసత్వ ఎంపిక విషయంలో చైనా జోక్యాన్ని ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. 14వ దలైలామా వారసుడిని ఎన్నుకునే హక్కు కేవలం టిబెట్ ప్రజలకు మాత్రమే ఉందని వారు స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు భారీ ర్యాలీ నిర్వహించాలని అరుణాచల్ ప్రదేశ్ ఎంపీ తాపిర్ గావో సూచించారు. ఇటీవల అమెరికా కాంగ్రెస్ టిబెట్‌కు అనుకూలంగా ఆమోదించిన బిల్లును ఈ ఫోరమ్ ప్రశంసించింది. మన దేశ పార్లమెంటులోనూ అలాంటి చట్టాన్ని తీసుకురావాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, దేశంలోని టిబెటన్ శరణార్థుల నివాస ప్రాంతాలను సందర్శించి, వారికి రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక యంత్రాంగాలపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. ఈ పరిణామం చైనాతో దౌత్యపరమైన సంబంధాల విషయంలో భారత్‌కు మరోసారి సవాలుగా మారే అవకాశం ఉంది.

# 66వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక: పెన్ పవర్, జూలై 07:**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 66వ వార్డులో 218 బూత్ లో వార్డు ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముర్తజా ఆధ్వర్యంలో సర్వే చురుకుగా కొనసాగుతున్నదని ,ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా తెలియపరచడం జరుగుతుందని, ప్రజల సమస్యలను ఆన్లైన్ ద్వారా తెలియపరచడంతో ప్రజలు కూడా సానుకూలంగా స్పందించారని టిడిపి శ్రేణులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జ్ అర్బిలా బేగం టిడిపి నాయకులు పవన్, అరుణ్, నర్గీస్ టిడిపి కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకై కార్పొరేటర్ కు వినతి



**గాజువాక :పెన్ పవర్,జూలై 07** స్థానిక స్థానిక వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డిని,శ్రీవేంకటేశ్వరాకాలనీ కమిటీ సభ్యులు వీర్రాజు,పార్వతీశ్వరరావు, మోహనరావు , విశ్వేశ్వరరావు సన్యాసి నాయుడు కోటేశ్వరరావు , రాజా రావు కలసి,కాలనీకి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పనుల నిమిత్తం వినతి పత్రములు అందచేశారు. సమస్యల ప్రధానంగా కాలనీ రోడ్లు,ఎలక్ట్రికల్ స్తంబాలు,లైట్లు,స్పీడ్ బ్రేకర్స్,వాటర్ టేంకు,మరియు ఒపెన్ జిమ్ము,కు సంబంచిన సమస్యలను విశీదీకరించారు. కాకి గోవిందరెడ్డి,త్వరలోనే సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు . సమస్యలు పరిష్కారం ఉంటాయి స్పందించిన కార్పొరేటర్ కు కాలనీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .

# గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు 4సం.లు జైలు, జరిమానా

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 07.** :విజయనగరం జిల్లా రేగిడి ఆముదాలవలస పోలీసు స్టేషనులో 2023సం.లో నమోదైన గంజాయి కేసులోముగ్గురు నిందితులు 4సం. లు జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ. 10వేలు జరిమాన విధిస్తూ శ్రీకాకుళం 1వ ఎ.డి.జె.జడ్జి పి.భాస్క రరావు జూలై 7న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా రేగిడి ఆముదా లవలస పోలీసు స్టేషను పరిధిలోని బూరాడ గ్రామ జంక్షను వద్ద పోలీసులు తే.07-08-2023 దిన వాహన తనిఖీలు చేపడుతుండగా ఏపీ 39 ఎస్హెచ్ 0487 నంబరు గల ద్విచక్ర వాహనంపై వస్తున్న (ఎ-1) వి.రాంబాబు (21సం.లు) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద

నుండి ఒక బైకు, 1.8 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో (ఎ-1) వి.రాంబాబు ఇచ్చిన సమాచారంతో మరో ఇద్దరు నిందితులు (ఎ-2) పి.వెంకటేష్ (22సం.లు) (ఎ-3) పి.జీనా బందుస్ (24సం.లు) ను అప్పటి రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర అరెస్టు చేసి, వారి వద్ద నుండి 4.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండుకు తరలించి, నిందితులపై అభియోగ పత్రం దాఖలు చేసారు. ప్రాసిక్యూషను సమయంలో నిందితులపై నేరారోపణలు రుజువుకావడంతో నిందితులు ముగ్గురికి 4 సం.లు జైలు, ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ శ్రీకాకుళం 1వ ఎడిజె జడ్జి పి. భాస్కరరావు తీర్పు వెల్లడించా రని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున వాదనలను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.శ్రీనివాసరావు వినిపించగా, కోర్టు హెడ్ కానిస్టేబులు పి.హెచ్.అప్పారావు, ఆర్.ఎ.వలస ఎస్ఐ నీలావతి, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్ర సాక్ష్యులను ప్రవేశ పెట్టడం, నిందితులకు శిక్షపడే విధంగా వ్యవహరించారని జిల్లా ఎస్పీ తెలిపా రు. నిందితులకు శిక్షపడే విధంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటరులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి శుభ్రతా పనులు

- వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని జయప్రదం చేయాలి
- వైసిపి మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 7:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి యొక్క 77వ జయంతిని పురస్కరించుకొని గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి శుభ్రతా పనులు, పునఃపాలిషింగ్ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మాజీ జిల్లా వైఎస్ఆర్ సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా వైఎస్ఆర్సిపి కోశాధికారి, దామనాపల్లి సర్పంచ్ కుందారి రామకృష్ణ సర్పంచ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, కో ఆప్షన్స్ సభ్యులు ఎస్కే దావూద్, మైనార్టీ సెల్ నాయకుడు మజీద్, ఉప సర్పంచ్ రాంబాబు,పెయింటర్ పవన్ కుమార్ తదితరులు కలిసి విగ్రహాన్ని శుభ్రపరిచి, నూతనంగా పెయింట్ చేసి ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “జులై 8వ తేదీ మంగళవారం జరగబోయే వైఎస్ రాజశేఖర్ రెడ్డి యొక్క 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల ప్రధాన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం” అని తెలిపారు.

# సుపరిపాలనలో ముందడుగు ప్రతీ హామీ నెరవేరుస్తాం





- పంచగ్రామాల భూసమస్యకు తొందర్లో పరిష్కారం
- ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసిన భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, జులై 0 7** :ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సుపరిపాల నలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం 98 వ వార్డు కాపుదిబ్బలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు.. తల్లికి వందనం.ఇళు ..ఇళ్ల స్థలాలు.. వంటి అన్ని సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. పథకాలు అందుకుంటున్న ప్రజలు స్వచ్ఛందంగా ఇళ్లలో నుంచి వచ్చి ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడడం సంతోషం గా ఉందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ డ్రెస్సులతో విద్యార్థినులు స్వాగతం పలకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. బీఆర్టీ ఎస్ రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి తొందర్లోనే టీడీఆర్ లు అందిస్తామని వెల్లడించారు. సేల్ డీడ్లు లేకపోయినా అఫిడవి ట్లు ఆధారంగా గతంలో టీడీఆర్ లు ఇచ్చారని.. ఇప్పుడు ఇవ్వడానికి సాంకేతిక సమస్యను కారణంగా చూపిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి పి. నారాయ ణ దృష్టికి తీసుకు వెళ్లానని వివరించారు. ప్రభు త్వం నియమించిన ఫైవ్ మెన్ కమిటీ నివేదిక ఇవ్వగానే టీడీఆర్ లు జారీ అవుతాయన్నారు. అలాగే పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం లో మొదటి దశ కింద 12,149 కట్టడాలను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు.

ఖాళీ స్థలాలు, రైతుల భూములు, గ్రామ కంఠం స్థలాల సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతామ న్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం, పార్టీ నాయకులు పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రేడియో సిటీ కుక్ సీజన్ - 2 విజేత రవితేజ

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 07.** :రేడియో సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిటీ కుక్ సీజన్ - 2 విజేతగా నిలిచిన సదరన్ ఇన్స్టిట్యూట్స్ విద్యార్థి రవితేజను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే ,జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ శాలువా వేసి, ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మరింత నైపుణ్యం సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. సీజన్లో పాల్గొన్న 350 మంది లో విజేతగా నిలిచినం దుకు రవితేజకు సదరన్ ఇన్స్టిట్యూషన్ అధినేత సతీష్ పొన్నం సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- వైద్యాధికారి డీకే హిమ బిందు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 7:**విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తమర్భ విశ్వేశ్వర నాయుడు ఆదేశాల మేరకు దారకొండ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య తనిఖీలను ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ డే కి ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల విద్యార్థులకు జలుబు, దగ్గు, జ్వరం అతిసార తదితర రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు వర్షంలో తడవరాదని అన్నారు. విద్యార్థులు వ్యాధులకు గురైతే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో ఆసుపత్రికి వచ్చి మెరుగైన చికిత్స చేయించుకోవాలన్నారు. వ్యాధులపై విద్యార్థులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎంఈశ్వరి కృష్ణకుమారి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భిమిలి, పెన్ పవర్, జూలై 07** :రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే ప్రజలయొక్క మన్ననలు పొందిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ మత్స్యకారుల గ్రామం తోటవీధిలో సుపరి పాల న ముందడుగు కార్యక్రమం గంటా నూకరాజు ఆధ్వర్యంలో ప్రారంభమయింది. ఈ సందర్భం గా ఇంటింటికి వెళ్లి ఈ ఏడాది కాలంలో కూటమి సర్కార్ సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల గు రించి గంటా నూకరాజు వివరించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు 3,000 నుండి 4,000 రూపాయలకు పెంచారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిఎస్సీ అమలు చేస్తామని చెప్పి 16,0 00 పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని అన్నారు. ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి వందకు వంద శాతం ఇచ్చిన మాట నిలబెట్టు కున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 10,000 రూపాయలు నుండి 20,000 చేస్తామని చెప్పి అమలు చేశారని అన్నారు. సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి అమలు చేశారని అన్నారు. వచ్చేనెల ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడానికి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. పేదలను, రైతులకు గుండెలమీద కుంపటిలా తయారైన ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని కూటమి సర్కార్ అధికారం లోకి వచ్చిన వెంటనే రద్దు చేసిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా చేసుకొని పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని, మీ ప్రేమ అభిమానా లు మాపై మా ప్రభుత్వంపై ఇలానే ఉండాలని గంటా నూకరాజు కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చుర కల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్,వాడ మొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు, బొడ్డు రమేష్, కర్రి శివ, కందుల సుందర్ రావు, కర్రి అప్పారావు, కర్రి రాము వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ వైభవం-ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 07** :దక్షిణ నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు, వంట పాత్రలు, ఫ్రీ స్కూల్ బుక్స్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూచించారు . ప్రభుత్వం అందించే వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిడిఓ నీలిమ ,ఏ సి డి పి ఓ శ్రీలత, సూపర్వైజర్ కుమారి ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు,



# రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కి అడ్డాగా మారిపో యిందని
# విశాఖ లోని ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థలోనే డ్రగ్స్ పట్టుబడింది



- కూటమి పాలనలో డ్రగ్స్‌కి అడ్డాగా మారిన ఏపీ
- టీడీపీ నేతల కనుసన్నల్లోనే మాదక ద్రవ్యాల మార్కెట్
- వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆగ్రహం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 07** :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కి అడ్డాగా మారిపో యిందని వైయస్ఆర్‌సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మండిపడ్డారు. విశాఖప ట్నం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి టీడీపీనేతల కనుసన్న ల్లోనే రాష్ట్రంలో మాదకద్రవ్యాల మార్కెటింగ్ విచ్చల విడిగా జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి నుంచి ప్రమాదకరమైన డ్రగ్స్ వరకు నేడు ఏపీ ఒక హబ్‌గా మారిపోయిందని అన్నారు. మాదక ద్రవ్యాల కేసుల్లో పట్టుబడు తున్న టీటీడీకి చెందిన వారిని కాపాడేందుకే ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. వాస్తవాలు ఇలా ఉంటే నిత్యం చంద్రబాబుకు భజన చేసే ఈనాడు ప్రతిక మాత్రం మాదకద్ర వ్యాలపై కూటమి ప్రభుత్వాన్ని వెనుకేసుకురావ డం, వైయస్ఆర్‌సీపీపై బురదచల్లేందుకు తప్పు డు రాతలు రాయడం ఆ పత్రిక దిగజారుడుత నంకు నిదర్శనమని అన్నారు. ఇంకా ఆయనేమ న్నారంటే. రాష్ట్రంలో కొకైన్ వంటి మాదకద్ర వ్యాలు కూడా చాలా సులభంగా అందుబాటు లో ఉన్నాయంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోంది. మొన్న విశాఖలో 25 గ్రాముల కొకైన్ ని ప్రభుత్వ యూనివర్సిటీ సమీపంలో పట్టుకున్నామని పోలీసులే వెల్లడిం చారు. అయితే ఈ డ్రగ్స్ కేసుతో తెలుగుదేశం నాయకులకు అనుచరులుగా ఉన్న కొంతమంది కి సంబంధం ఉందని, వారిని తప్పించేందుకు అమాయకుల్ని ఒప్పించి బలిచేశారనే ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా మాకున్న సమా చారం ప్రకారం డ్రగ్స్ దొరికిందని చెబుతున్న ప్రాంతం కూడా ప్రభుత్వ యూనివర్సిటీ కాదు. ప్రైవేటు విద్యాసంస్థ ప్రాంగణంలో ఈ కొకైన్ దొరికింది. ఆ విద్యాసంస్థ క్రెడిబులిటీని కాపాడటం కోసం ప్రభుత్వ యూనివర్సిటీపై తప్పుడు కథనాలు రాయడం దారుణం. ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు పూనుకోవడం మరింత సిగ్గుచేటు. పదిరోజుల క్రితం విశాఖలో గంజాయి దొరికితే కూటమి పార్టీకి చెందిన కీలకనేతలు దాన్ని బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. నాటి మా ప్రభుత్వంపై డ్రగ్స్ పేరుతో బురదజల్లారు,నాటి మా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మీద బురదజల్లడం కోసం ఈ రాష్ట్రం డ్రగ్స్‌కి అడ్డాగా మారిందని, ఒక కంటైనర్‌లో వచ్చిందని డ్రగ్స్ అని 49 నమూనాలు పరిక్షిస్తే కొకైన్ ఉన్నట్టు నిర్థారణ అయ్యిందని ఎన్నిక లకు ముందు టీడీపీ భజన పత్రిక ఈనాడులో అసత్య కథనాలు అచ్చేసి ప్రచారం చేశారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మీద బురదజల్లడమే ధ్యేయంగా, తెలుగుదేశం పార్టీకి లాభం చేకూర్చి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా రాష్ట్రం అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాల అడ్డా, ఎన్నికల తరుణంలో రాష్ట్రంలోకి భారీగా డ్రగ్స్ అంటూ ఈనాడు వరుస పెట్టి అసత్య కథనాలు రాసింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కంటైనర్లలో వచ్చింది గంజాయి కాదని, అది ఈస్ట్ అని నిర్థారణ అయ్యింది. 2019లో వైయస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి గంజాయిని నిర్మూలించి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను సాగుచేసుకునేందుకు ప్రభుత్వం సహాయం చేసింది. అంతకుముందె న్నడూ లేనివిధంగా గంజాయి సాగును అరికట్టగలిగిగాం. చెక్‌పోస్టుల వద్ద గంజాయి తరలించేవారిపై పటిష్టమైన నిఘా పెట్టాం.

డ్రగ్స్‌పై 'ఈనాడు' రెండు నాలుకల దోరణి

కూటమి ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లాంటి ఎలాంటి మాదకద్రవ్యాలు లేకుండా సమూలంగా నిర్మూలిస్తామని ఎన్నికలకు ముందు ప్రచారం చేసుకున్నారు. కానీ కూటమి ఏడాది పాలన పూర్తయినా గంజాయిని నిర్మూలించలేదు సరికదా ప్రమాదకరమైన అత్యంత ఖరీదైన డ్రగ్స్ కూడా చాలా సులభంగానే రాష్ట్రంలో లభ్యమవుతున్నాయి. మొన్ననే విశాఖలో కొకైన్ కొనుగోలు చేయడానికి ప్రయత్నించి ఒక వైద్యుడు దొరికిపోయాడని పోలీసులే వెల్లడిస్తే, ఈనాడు పత్రిక మాత్రం రాష్ట్రంలో మాదకద్రవ్యా ల ఆనవాళ్లేలేవన్నట్టు చంద్రబాబు పాలన పొగుడుతూ అడ్డగోలుగా అబద్ధాలతో వార్తను అచ్చేసింది. ఇదే పత్రికలో 2024 మే 28న గంజాయి స్మగ్లర్ల బరితెగింపు, డీఎస్పీని జీపుతో ఢీకొట్టి పరారయ్యారని రాశారు. జూలై 14, 2024న టీడీపీ నేత గంజాయి సాగు, 27 ఆగస్టు 2024న విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో 1360 కిలోల గంజాయి స్వాధీనం అని కథనాలు రాశారు. అక్టోబర్ 2024న టోల్‌గేట్‌ను ఢీకొట్టి దూసుకెళ్లిన గంజాయి గ్యాంగ్, అక్టోబర్ 19, 2024న సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహించే కుప్పం కేంద్రంగా గంజాయి గుప్పు, 23 నవంబర్ 2024న సంస్కృత వర్సిటీలో గంజాయి సాగు, డిసెంబర్ 3, 2024న అంగట్లో గంజాయి చాక్లెట్లు అంటూ వార్తను ఈనాడులోనే రాశారు. జనవరి 2025న గుంటూరులో కొకైన్ కలకలం, ఈ ఏడాది జనవరిలోనే చిలకల్లు చెక్‌పోస్టు వద్ద 218 కిలోల గంజాయి స్వాధీనం అని వార్త రాశారు. ఇలా ఏడాది కాలంగా ఎక్కడపడితే అక్కడ గంజాయి, వివిధ రూపాల్లో లభ్యమవుతోంది. సరఫరా చేస్తూ చాలా మంది పట్టుబడుతు న్నారు. పోలీసులు సైతం టన్నుల కొద్దీ గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు. ఏడాది కాలంగా ఈ వార్తలన్నీ రాసిన ఈనాడే ఇప్పుడు మాదకద్రవ్యాలు నిర్మూలించినట్టు రాయడం సిగ్గుచేటు. ఇప్పుడే కాదు గతంలో 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో విశాఖ గంజాయికి అడ్డాగా మారిందని ఆనాడు మంత్రులుగా ఉన్న గంటా, అయ్యన్నపాత్రుడే స్వయంగా చెప్పారు.

# వంచుల సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ కేంద్రంలోని సచివాలయాన్ని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సోమవారం పరిశీలించారు. పంచాయతీలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఓహెచ్ఎస్ఆర్ మంచినీటి క్వాలిటీని పరిశీలించటం జరిగింది.ఎస్ డబ్ల్యూ పిసిని పరిశీలించారు. శానిటేషన్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎల్.శివ,వీఆర్వో పాతును అచ్చిబాబు, సచివాలయం సిబ్బంది,క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల దత్తత
# తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాలి

- పీ-4లో భాగంగా 10 వేల మంది
- మార్గదర్శు లను గుర్తించాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 07** :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకొచ్చిన పీ-4 విధానానికి అధికా రులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేయాల ని, జిల్లాలో ఇప్పటికే గుర్తించిన బంగారు కుటుంబాల అవసరాలను తెలుసుకోవాలని, వారిని దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చే మార్గదర్శులను వారం రోజుల్లో గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు పీ-4 సర్వేలో అనుస రించాల్సిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ప్రతి సచివాలయం పరిధిలో రోజుకు 50 బంగారు కుటుంబాల అవసరాలను గుర్తిం చాలని, జిల్లా మొత్తంలో రోజుకు 1,300 మందికి సంబంధించిన వివరాలపై సర్వే పూర్తి చేయాలని చెప్పారు. పారిశ్రామిక, సేవా, ఇతర రంగాల్లో ఆర్థికంగా సమర్థత కలిగిన 10 వేల మంది మార్గదర్శులుగా గుర్తించాలని సూచించా రు. ఒక్కో మార్గదర్శి కనీసం పది కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని, సమా జంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఏపీ ఐఐసీ, పారిశ్రామిక సంస్థలు, పర్యాటక ప్రాజె క్టుల నిర్వాహకులు, వివిధ వ్యాపార కంపెనీలు, అసోసియేషన్లు పీ-4లో ఉత్సాహంగా భాగస్వా మ్యం కావాల్సి ఉందని, దీనికి సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అలాగే అధికా రులు కూడా కనీసం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని హితవు పలికారు. తగిన ప్రోఫార్మా రూపొందించి అధికారులందరికీ సర్క్యులేట్ చేయాలని సీపీఓను ఆదేశించారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
- అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 07.** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, 26వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9 తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. మండలం కేంద్రంలో గల స్థానిక ఎంపీడీవో కార్యాలయము నందు అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకుల యూనియన్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక వర్గాలపై బానిసత్వమును రుద్దటానికి 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ను తీసుకు వచ్చిందన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు జూలై 9న దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించి పిలుపు ఇచ్చింది అన్నారు. అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని కనీస వేతనం 26వేలు చెల్లించాలని, గ్రాట్యూటి జీవో నంబర్ 8 మార్పు చేయాలని, పెన్షన్ పిఎఫ్ అమలు చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ గా మారుస్తూ జీవో ఇవ్వాలని, అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్, స్టీల్ బ్యాంక్ ఇన్సూరెన్స్ తదితర ప్రభుత్వ రంగంలో ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని, బాల సంజీవిని యాప్ మార్పులు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె నోటీసును స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ విమలదేవికు అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కె త్రినాథ్, అంగన్వాడి యూనియన్ నాయకులు ఎస్ ఈశ్వరి, పార్వతి విజయ భావని తదితరులు పాల్గొన్నారు.

# పశు గ్రాస వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ





- జిల్లాలో 7.06 టన్నుల ఆఫ్రికన్ టాల్ రకం
- పశు గ్రాస వారోత్సవాలను పాడి రైతులు వినియోగించుకోవాలి
- కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జులై 07** : జిల్లాలో జులై 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జరిగే పశుగ్రాస వారోత్సవాలను వినియో గించు కోవాలని పాడి రైతులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి అర్వో వై. సత్యన్నారాయణ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ మోహన్ రావులతో కలిసి "పశు గ్రాస వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించరు". ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 7 నుండి 14 వరకు జరిగే పశు గ్రాస వారోత్సవాలలో రైతుల కు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు, జొన్న, మొక్క జొన్న, పిల్లి పెసర వంటి వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలలో పచ్చి మేత ప్రాముఖ్యత గురించి, శాస్త్రీయ పద్ధతిలో పశు గ్రాసాలను పెంచే విధానాలు గురించి మరియు పశు గ్రాసాలను నిల్వ చేసే పద్దతులు గురించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ మోహన్ రావును ఆదేశించారు. ఐదు నుండి ఆరు లీటర్ల పాలిచ్చే పశు వులకు దాణా అవసరం లేకుండా కేవలం పచ్చి మేతతోనే పోషించవచ్చని ఆమె తెలిపారు. పచ్చిమేత లో విటమిన్ ఎ శాతం ఎక్కువగా ఉండటంతో పశువులు ఆరోగ్యంగా ఉండి సకాలంలో ఎదకు వచ్చి పాల దిగుబడి కూడా బాగా పెరుగుతుందని తెలిపారు. పశుగ్రాసాలను అన్ని ప్రాంతాల్లో అన్ని మాసాల్లో సాగు చేయవచ్చు అన్నారు. పశుగ్రాసాలను మిశ్రమ పంటగా కూడా సాగు చేసుకోవచ్చని, వరి కోసిన తరువాత భూమిలో ఉండే తేమతో జనుము, పిల్లి పెసర వంటి వాటిని సాగు చేసుకోవచ్చని తెలిపారు. జొన్న రకాలను 50% పూత దశలో తప్పక కోయాలన్నారు లేత దశలో కోస్తే హైడ్రోసైనిక్ యాసిడ్ అనే విష పదార్థం విడుదలై హాని కలిగిస్తుందని తెలియజేశారు. కాయ జాతి పశుగ్రాసాల వలన నత్రజని భూమిలో స్థాపన చెంది భూమి సారవంతమ వుతుందని దీంతో పంట దిగుబడి పెరుగుతుం దని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులం దరు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

అందుబాటులోకి సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు

జొన్న విత్తనాలు జిల్లాలో 68.71 టన్నుల సి ఎస్ హెచ్ 24 %వీఫ్% రకం జొన్నవిత్తనాలు అందుబాటులో కలవు. ఎకరానికి 35-40 టన్నులు వరకు (3 కోతలలో) దిగుబడి వస్తుంది. 1 ఎకరానికి కావలసిన విత్తనాలు 15 కేజీలు. 5 కిలోల విత్తనాల ధర 460/- కాగా ప్రభుత్వ సబ్సిడీ 345/- (75%) మినహాయింపు పోను రైతులు చెల్లించవలిసిన మొత్తం 115/- రూపాయలు. ఈ పశుగ్రాసంలో మాంసకృతులు 7 నుంచి 8 శాతం వరకు ఉంటాయి. ఈ రకం జొన్న కీటకాలు మరియు తెగుళ్ళు రాకుండా తట్టుకోగలదు. మొక్క జొన్నవిత్తనాలులి

జిల్లాలో 7.06 టన్నుల ఆఫ్రికన్ టాల్ రకం మొక్క జొన్నవిత్తనాలు అందుబాటులో కలవు. ఎకరానికి 12-15 టన్నులు వరకు దిగుబడి వస్తుంది. 1 ఎకరానికి కావలసిన విత్తనాలు 15-20 కేజీలు. 5 కిలోల విత్తనాల ధర 340/- కాగా ప్రభుత్వ సబ్సిడీ 255/- (75%) మినహాయింపు పోను రైతులు చెల్లించవలిసిన మొత్తం 85/- రూపాయలు. ఈ పశు గ్రాసంలో మాంసకృతులు 11 నుంచి 13 శాతం వరకు ఉంటాయి. ఈ కార్యక్రమంలో డి అర్వో వై. సత్యన్నారా యణ రావు, కె కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

# చోడవరం ప్రధాన రహదారులపై పై కోర్టులో పిల్ దాఖలు

**జిల్లా అధికారులకు నోటీసులు జారీ**

**అనకాపల్లి, పెనపవర్, జులై 07:** చోడవరంలో ప్రధాన రహదారులైన అనకాపల్లి వయ చోడవరం మాడుగుల రోడ్డు, భీమిలి నర్సీపట్నం రోడ్డు అభివృద్ధికి సంబంధించి చాలా ఏళ్లుగా అధికారులు అలసత్వం వహించడంతో చోడవరం కోర్టులో న్యాయవాదులు ప్రజావాజ్యం ( పబ్లిక్ ఇంట్రెస్ట్ ) దాఖలు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని న్యాయవాదులు భూపతిరాజు,ఎ బి భూషన్ ప్రభుత్వం అధికారులు తీరుపై కోర్టులో పిల్ వేసారు,

ఈ సందర్భంగా చోడవరం కోర్టు మాజీ బారు అషోయన్ మాజీ చైర్మన్ కాండ్రేగుల దేవడ్ మాటలు అడుతూ గత కొన్ని ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోకుండా చోడవరం నియోజకవర్గంలో ఉన్న భీమిలి నుండి నర్సీపట్నం రోడ్డు, అనకాపల్లి నుండి మాడుగుల రోడ్డు శిథిలావస్థకు చేరి అనేక ప్రమాదాలకు చోటు చోటు చేసుకుంటున్నా కనీసం మరమ్మతులు కూడా చేపట్టని పరిస్థితి కారణంగా .ప్రజలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని



కోర్టులో ప్రజావాజ్యం వేయడంతో దీనికి సంబంధించి వివిధ శాఖల అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 26న దీనిపై కోర్టులో హాజరు కావలసి ఉందని పేర్కొన్నారు.



రహదారి సమస్య పై జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోకు,రోడ్లు భవనాలు శాఖ ఈఈ,డివిజనల్ ఇంజనీర్ ,జేఈఈకి, నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు

# తానాలో 'బ్లడ్ బుక్'.. అది ఎన్నారై మీటింగ్ నా? ఇంకా ఏమైనానా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రా నుంచి అమెరికా వెళ్లినా మన నేతల తీరు మారడం లేదు. ఎంతసేపు అవే రాజకీయ వైషమ్యాలు.. రెచ్చగొట్టే రాజకీయాలు ఇక్కడా చేస్తూ అమెరికాలోనూ అవే వల్లెవేస్తూ ఈసడింపు కలిగేలా చేస్తున్నారు. తాజాగా తానా ఉత్సవాలకు హాజరైన ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు.. అక్కడ ప్రవాస భారతీయులు , ఎన్నారైల సంక్షేమం, అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాలపై మాట్లాడాల్సింది పోయి.. ఇవే ఏపీ రాజకీయాలను రెడ్ బుక్, బ్లడ్ బుక్ అంటూ మాట్లాడడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. అమెరికా వెళ్లినా అదే కక్షపూరిత వ్యవహారశైలిని ప్రదర్శించడం ఏంటని ఎన్నారైలందరూ అసహనం వ్యక్తం చేసిన పరిస్థితి నెలకొంది. ఇటీవల ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామకృష్ణంరాజు తరచు వార్తల్లో నిలుస్తున్నారు. ఆయన తాజాగా అమెరికాలో జరిగిన తానా సభలకు హాజరయ్యారు. అక్కడ సంచలన వ్యాఖ్యలు చేస్తూ, తనకు జరిగిన అవమానాలను గుర్తు చేసుకున్నారు. రఘురామ మొన్నటి ఎన్నికల్లో ఉండి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయన మంత్రి పదవిని ఆశించారు. కానీ వివిధ సమీకరణల దృష్ట్యా చంద్రబాబు ఆయనకు అవకాశం కల్పించలేకపోయారు. డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇవ్వడంతో ఆయన సర్దుకున్నారు. అయితే ఇప్పుడు తానా మహాసభల్లో తనకు రెండు మంత్రిత్వ శాఖలపై ఆశ ఉందని తేల్చి చెప్పారు. ఆ రెండు శాఖలు తనకు అప్పగిస్తే తన పనితీరును చేసి చూపిస్తానని అన్నారు.

**కొద్ది రోజులకే రెబల్‌గా..**

ఎన్నికలకు ముందు అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు రఘురామకృష్ణంరాజు. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నరసాపురం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. కానీ కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. ఆ పార్టీకి దూరమయ్యారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం ఆయనను సస్పెండ్ చేయలేదు. అనర్హత వేటు వేసేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. నిత్యం అప్పటి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారు రఘురామకృష్ణం రాజు. ఈ క్రమంలో ఆయన అరెస్టు కూడా జరిగింది.

**అరెస్టు చేసి చిత్రహింసలు..**

వైసీపీ రెబల్ ఎంపీగా ఉన్న రఘురామకృష్ణం రాజును ఓ పుట్టినరోజు నాడు హైదరాబాద్ వెళ్లి ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. రాజద్రోహం కేసు పెట్టి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే అప్పటి పోలీస్ అధికారులు విచారణ పేరిట చేయి చేసుకున్నారని రఘురామకృష్ణం రాజు ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత కోర్టుకు వెళ్లి ఊరట దక్కించుకున్నారు. అయితే నాడు తనకు ఎదురైన పరాభవాన్ని మాత్రం జీర్ణించుకోలేకపోయారు. భారతీయ జనతా పార్టీలో చేరి, మరోసారి ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి కావాలని అనుకున్నారు. కానీ అనూహ్యంగా బీజేపీ ఆయనకు అవకాశం ఇవ్వలేదు. దీంతో చివరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి తీసుకోవాలని భావించారు. తద్వారా తనకు ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలని చూశారు. కానీ ఆయనకు మంత్రి పదవి లభించలేదు.

**తానా సభల్లో సంచలనం**

తాజాగా తానా మహాసభలకు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామకృష్ణం రాజుకు ఆహ్వానం అందింది. దీంతో ఆ మహాసభలకు హాజరయ్యారు. అక్కడ సభా వేదికపై ఏపీ రాజకీయాలను ప్రస్తావించారు. ఏపీ శాసనసభ్యులంతా ముక్తకంఠంతో కోరి తనకు మంత్రి పదవి ఇప్పిస్తే ఓ రెండు శాఖలను తీసుకుంటానని బదులిచ్చారు రఘురామ. రోజులో హోం శాఖను ఎనిమిది గంటలు, వైద్య ఆరోగ్యశాఖను రెండు గంటలు ఇస్తే తనకు ఎదురైన రక్తధార కు కారణమైన ఘటనలపై దర్యాప్తు చేయిస్తానని చెప్పుకొచ్చారు. తన వద్ద రెడ్ బుక్ లేదని, అది వేరే వారి వద్ద ఉందని, తన వద్ద ఉన్నది 'బ్లడ్ బుక్' అంటూ వ్యాఖ్యలు చేశారు. రఘురామకృష్ణంరాజు అంత పగతో రగిలిపోతున్నారా అనే చర్చ బలంగా జరుగుతోంది. ఈ మాటలకు ఎన్నారైలు అవాక్కయ్యారు. ఇది తానా సభ అని.. ఇక్కడ మాట్లాడాల్సింది ప్రవాస భారతీయులు, తెలుగు వారి సంప్రదాయాలు.. అమెరికాలో వారి కష్టాలు, బాధలు, అభివృద్ధి గురించి చర్చించాలని.. కానీ రఘురామ మాత్రం ఏపీ పాలిటిక్స్ ను ప్రస్తావించడంతో అంతా అవాక్కయ్యారు. అది ఎన్నారై మీటింగ్ నా? ఇంకా ఏమైనానా? అంటూ అసహనం వ్యక్తం చేశారు.

ఈ సంఘటన తానా సభల ఉద్దేశ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇవి ఎన్నారైల కలయికకు వేదికగా ఉండాలా, లేక భారత రాజకీయ నాయకుల వ్యక్తిగత ప్రతీకార రాజకీయాలకు అడ్డాగా మారాలా అనేది ఆలోచించాల్సిన విషయం.

# క్రికెట్ లోకి కోహ్లి 'కొడుకొచ్చాడు..' రూ.లక్షకు కొన్న ఢిల్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** పోటీ క్రికెట్ లోకి టీమ్ ఇండియా దిగ్గజం విరాట్ కోహ్లి కొడుకొచ్చాడు.. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్)లోకి అడుగుపెట్టారు. అదేంటి.. కోహ్లి కుమారుడికి ఇంకా ఏడాదిన్నర కూడా లేదు కదా..? అప్పుడే క్రికెట్ లోకి రావడం ఏమిటి? అనుకుంటున్నారా? మీరు చదివేది నిజం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) స్ఫూర్తితో చాలా రాష్ట్రాలు, నగరాలు ప్రీమియర్ లీగ్ లు నిర్వహిస్తున్నాయి. ఇలాంటిదే ఢిల్లీ ప్రీమియర్ లీగ్ కూడా. ఈ ఏడాది ప్రారంభంలో 6 జట్లతో ఈ లీగ్ సాగగా ఇప్పుడు జట్లు 8కి పెరిగాయి. త్వరలో డీపీఎల్ రెండో సీజన్ జరగనుంది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) ఈ లీగ్ ను నిర్వహిస్తుంది. ఔటర్ ఢిల్లీ, న్యూఢిల్లీ జట్లు కొత్తగా వచ్చి చేరాయి. ఈ లీగ్ లోంచి వచ్చినవాడే స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ. ఈ ఏడాది ఐపీఎల్ లో వివాదాస్పద ప్రవర్తనతో క్రమశిక్షణ చర్యలకు గురయ్యాడు. కాగా, ఇదే లీగ్ లో విరాట్ కోహ్లి అన్న కుమారుడు ఆర్యవీర్ కోహ్లి కూడా ఆడనున్నాడు. ఆదివారం జరిగిన వేలంలో అతడిని రూ.లక్షకు సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్జ్ జట్టు కొనుక్కుంది. బాబాయ్ విరాట్ కోహ్లి బీభత్సమైన బ్యాట్స్ మన్ కాగా.. ఆర్యవీర్ మాత్రం లెగ్ స్పిన్నర్. విరాట్ కు చిన్నప్పటి నుంచి ట్రయినింగ్ ఇచ్చిన రాజ్ కుమార్ శర్మనే ఆర్యవీర్ కు కూడా కోచ్ కావడం గమనార్హం. ఇప్పటివరకు ఢిల్లీ తరఫున ఆడని 15 ఏళ్ల ఆర్యవీర్.. డీపీఎల్ తోనే అరంగేట్రం చేయనున్నాడు. ఇతడి జట్టు కెప్టెన్ ఆయుష్ బదోని కావడం గమనార్హం. బదోని గతంలో విరాట్ కోహ్లి ఐపీఎల్ లో ప్రాతినిధ్యం వహించే రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. కొసమెరుపు: ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో మరో ఆర్యవీర్ కూడా ఆడుతున్నాడు. అతడు టీమ్ ఇండియా మాజీ డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ పెద్ద కొడుకు. ఢిల్లీ అండర్ 19 జట్టు ఓపెనర్ అయిన ఆర్యవీర్ సెహ్వాగ్ ను సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ పోటీపడి మరీ రూ.8 లక్షలకు కొనుక్కుంది. సెహ్వాగ్ చిన్న కొడుకు 14 ఏళ్ల వేదాంత్ ను ఏ జట్టూ కొనుక్కోలేదు.

# రేవంత్ రెడ్డి పెద్ద ప్రకటన.. సాధ్యమేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటన ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో 60 మంది మహిళలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటామని ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 'ఆడబిడ్డలను కాపాడుకోవడమే ఇందిరమ్మ రాజ్యం ఆలోచన' అని, 'ఆడబిడ్డలపై తనకు పూర్తి విశ్వాసం ఉంది' అని రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకురావడం వల్ల చాలా మంది సర్పంచులు, %వీూజ,్గూజ% లు అయ్యారని గుర్తు చేస్తూ, త్వరలోనే ఎమ్మెల్యే సీట్లలో మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని, మంచి పనులు చేసిన మహిళల్ని గుర్తించి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని, తద్వారా 60 మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. అయితే, రేవంత్ రెడ్డి చేసిన ఈ ప్రకటన ఆచరణ సాధ్యమేనా అన్న ప్రశ్నలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు పెద్దగా సీట్లు, పదవులు లభ్యం కాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మహిళా రిజర్వేషన్లతో అన్ని సీట్లు మహిళలకు సాధ్యమేనా, ఇది కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనా అని పలువురు అనుమానిస్తున్నారు.

**ప్రకటన వెనుక ఉన్న ఆలోచన**

మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతోనే ఈ ప్రకటన చేశామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో రాబోయే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలులోకి వస్తే, మహిళలకు పెద్ద సంఖ్యలో అసెంబ్లీ సీట్లు కేటాయించబడతాయి. ఆ చట్టం అమలైతే రేవంత్ రెడ్డి చెప్పిన సంఖ్యకు దగ్గరగా మహిళా ఎమ్మెల్యేలు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే సీఎం ఈ ప్రకటన చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.

**సవాళ్లు, ఆచరణ సాధ్యం?**

60 మంది మహిళలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడం అనేది ఒక పెద్ద సవాలుతో కూడుకున్న పని. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. అంటే, దాదాపు సగం సీట్లను మహిళలకు కేటాయించి, వారిని గెలిపించుకోవడం అంత సులువు కాదు. పార్టీల అంతర్గత సమీకరణాలు, గెలుపు అవకాశాలు, నియోజకవర్గాల్లోని సామాజిక పరిస్థితులు వంటి అనేక అంశాలు దీనిపై ప్రభావం చూపుతాయి.

మరోవైపు, ఇది కేవలం ఎన్నికల హామీగానే మిగిలిపోతుందా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా అనేక పార్టీలు మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి, ఎన్నికల సమయంలో తక్కువ సీట్లు కేటాయించిన దాఖలాలు ఉన్నాయి. కాబట్టి, రేవంత్ రెడ్డి ప్రకటన ఎంతవరకు ఆచరణలోకి వస్తుందో చూడాలి.

**భవిష్యత్ కార్యాచరణ**

రేవంత్ రెడ్డి ప్రకటన నిజంగా ఆచరణ సాధ్యం కావాలంటే, పార్టీ కేవలం మహిళా రిజర్వేషన్లపైనే కాకుండా, మహిళా అభ్యర్థులను ఎంపిక చేయడంలో, వారికి ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇవ్వడంలో కూడా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలి. సమర్థవంతమైన, ప్రజాదరణ పొందిన మహిళా నాయకురాళ్లను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించాలి.

మొత్తంగా, 60 మంది మహిళలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటామన్న రేవంత్ రెడ్డి ప్రకటన ఆచరణ సాధ్యమా కాదా అనేది కాలమే నిర్ణయించాలి. అయితే, రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలనే ఆలోచన మాత్రం స్వాగతించదగినదే.

# సంచలనం : తెలంగాణలో రూ.4,215 కోట్ల స్కాం




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో మరో భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చి సంచలనం సృష్టిస్తోంది. ఫాల్కన్ గ్రూప్ పేరుతో జరిగిన అక్రమ డిపాజిట్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. మొత్తం రూ.4,215 కోట్ల మేర మోసం జరిగిన ఈ కేసులో తెలంగాణ సీఐడీ ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్ట్ చేయగా, తాజాగా ఫాల్కన్ గ్రూప్‌కు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) ఆర్యన్ సింగ్‌ను పంజాబ్‌లో అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించింది.

**ఫాల్కన్ గ్రూప్ మోసాల మాయాజాలం**

ఫాల్కన్ గ్రూప్, దాని అనుబంధ సంస్థలు అయిన క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ , ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా అక్రమంగా డిపాజిట్లు సేకరించాయి. గూగుల్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఆకర్షణీయమైన ప్రకటనలు గుప్పిస్తూ స్వల్పకాలికంగా అధిక వడ్డీ రేట్లను హామీ ఇచ్చే స్కీములతో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ప్రముఖ బహుళజాతి సంస్థల పేర్లతో నకిలీ ఒప్పందాలు రూపొందించి, వాటి ఆధారంగా ప్రజలను నమ్మించి రూ.4,215 కోట్లు సేకరించాయి. ఈ మోసంలో 7,056 మంది డిపాజిటర్లు ఉన్నారని సీఐడీ వెల్లడించింది. వారిలో 4,065 మందికి రూ.792 కోట్ల మేర తీవ్ర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

**ఆర్యన్ సింగ్ పాత్ర కీలకం**

ఈ భారీ మోసంలో ఐదో నిందితుడిగా గుర్తించబడిన ఆర్యన్ సింగ్ పాత్ర కీలకంగా ఉంది. తన మేనేజింగ్ డైరెక్టర్ అమర్‌దీప్ కుమార్‌తో కలిసి ఆర్యన్ సింగ్ మోసపూరిత కార్యకలాపాలను పర్యవేక్షించాడు. డిపాజిటర్లతో నేరుగా సంబంధాలు పెట్టుకొని, వారి నమ్మకాన్ని చూరగొని రసీదులు ఇచ్చిన ఆర్యన్, మొత్తం రూ.14.35 కోట్ల వ్యూహాత్మక డిపాజిట్లు సేకరించాడు. అందులో రూ.1.62 కోట్లను తన వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు మళ్లించుకున్నట్లు దర్యాప్తులో బయటపడింది.

**అరెస్ట్, రిమాండ్**

నేరం బయటపడిన వెంటనే ఆర్యన్ సింగ్ అజ్ఞాతంలోకి వెళ్లాడు. ముంబయి నుంచి నాందేడ్‌కు, అక్కడి నుంచి పంజాబ్‌లోని బతిండా జిల్లాలోని ఒక గురుద్వారాకు వెళ్లి దాక్కున్నాడు. సీఐడీ బృందం అతని లోకేషన్‌ను సాంకేతికంగా ట్రేస్ చేసి జూలై 4న చాకచక్యంగా అరెస్ట్ చేసింది. ఆర్యన్ వద్ద రెండు సెల్‌ఫోన్లు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌కు తీసుకొచ్చి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు.

**ఇంకా నిందితుల కోసం గాలింపు**

ఇప్పటివరకు ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐడీ తెలిపింది. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది. అంతేకాకుండా, ఫాల్కన్ గ్రూప్ మరియు దాని డైరెక్టర్లపై దేశవ్యాప్తంగా ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవహారం మరింత లోతుగా వెలుగు చూసే అవకాశం ఉంది.

తెలంగాణలో ప్రభుత్వ మార్పుతో ఆర్థిక నేరాలకు సంబంధించిన చీకటి వలయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఫాల్కన్ గ్రూప్ మోసం కేసు ఆర్థిక నేరాల పట్ల కొత్త ప్రభుత్వ కఠిన వైఖరిని చాటుతోంది. బాధితులకు న్యాయం జరిగే దిశగా సీఐడీ చర్యలు మరింత వేగవంతం కావాలి. ప్రజలు కూడా ఇలాంటి ఆకర్షణీయమైన పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నిర్మలమ్మే బీజేపీ అధ్యక్షురాలంట !



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ఆర్థిక మంత్రిగా రక్షణ మంత్రిగా కీలక శాఖలను చూశారు నిర్మలా సీతారామన్. ఆమెకు ఎందుకు బీజేపీలో అంతటి ప్రాధాన్యత కలిగిన శాఖలు దక్కాయి అంటే ఆమె మోడీ అమిత్ షాల నమ్మకస్తురాలిగా గుర్తింపు పొందారు అని చెబుతారు. ఆమెకు ఆంగ్లం హిందీతో పాటు ఇతర భాషాల మీద కూడా పట్టు ఉంది. అంతే కాదు డైనమిక్ లేడీగా గుర్తింపు ఉంది. ఇక ఆమె తమిళనాడుకు ఆడపడుచు. అలాగే తెలుగింటి కోడలు. ఇలా ఆమెకు ప్రాంతీయంగా కలసి వచ్చిన అంశాలు ఉన్నాయి. ఆమె ఒక మహిళగా ఏకంగా ఏడు సార్లు కేంద్ర బడ్జెట్ ని ప్రవేశపెట్టి రికార్డుని సాధించారు. ఇందిరాగాంధీ తరువాత కేంద్ర బడ్జెట్ ని ప్రవేశపెట్టిన రెండవ మహిళగా ఉన్నారు. డేరింగ్ గా ఆమె వ్యవహరిస్తారు. రక్షణ మంత్రిగా ఆమె అది నిరూపించుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే మోడీ అమిత్ షాల ఏలుబడిలో నిర్మలమ్మకు బాగా ప్రాధాన్యత పెరిగింది. ఈ క్రమంలో జాతీయ బీజేపీ అధ్యక్ష పదవిని ఆమెకు ఇస్తారని ఢిల్లీ స్థాయిలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె వినయ విధేయ నిర్మలమ్మగా ఉన్నారని, పైగా దక్షిణ భారతానికి చెందిన వారు రెండు ముఖ్యమైన రాష్ట్రాలతో అనుబంధం కలిగిన వారుగా ఉన్నారని అంటున్నారు. బీజేపీ కూడా ఆమె సేవలను ఈసారి పార్టీ కోసం ఉపయోగించుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. పైగా మహిళా కోటా పేరుతో రిజర్వేషన్లు ఆమోదించిన ఘనతను ఇప్పటికే సొంతం చేసుకున్న బీజేపీలో పురుషాధిపత్యం ఎక్కువగా ఉందని విమర్శలు ప్రత్యర్థుల నుంచి వస్తున్న వేళ ఈసారి లేడీస్ కి చాన్స్ అన్నది గట్టిగా వినిపిస్తోంది. అంతే కాదు 2029 ఎన్నికలు చాలా డిఫరెంట్ గా సాగుతాయని అంటున్నారు. దేశంలో మూడవ వంతు ఎంపీ సీట్లలో మహిళలే పోటీ చేస్తారు. 33 శాతం రిజర్వేషన్లు ఆ ఎన్నికల్లో అమలు చేస్తారు అని అంటున్నారు. ఇక జనాభా గణన తరువాత దేశంలో మరో రెండు వందల సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అలా ఈ రెండు అంశాలను ఆసరాగా చేసుకుని మరోసారి గెలవాలని బీజేపీ చూస్తోంది. దాంతో సమర్థురాలు అయిన మహిళా అధ్యక్షురాలు ఉండాలని భావిస్తున్నారు. ఇప్పటికే గత పదకొండేళ్ళుగా దేశంలో కీలక మంత్రిత్వ శాఖలను చూసిన వారుగా దేశంలో ఎంతో కొంత పరిచయం ఉన్న నిర్మలమ్మ అయితే జాతీయ అధ్యక్ష స్థానానికి జనానికీ మధ్య కనెక్షన్ బాగా ఉంటుందని భావిస్తున్నారు. పైగా ఆమె నిరాడంబరత. ఒక సాధారణ గృహిణి మాదిరిగా ఆమె వ్యవహరించే తీరు మహిళా ఓట్లను బీజేపీకి మరింతగా తెచ్చి పోస్తుందని కూడా బీజేపీ పెద్దలు విశ్వసిస్తున్నారుట. దాంతో బీజేపీ కొత్త అధ్యక్ష రేసులో ఎంతో మంది మహిళల పేర్లు వినిపించినా చివరికి నిర్మలమ్మకే ఆ పదవిని ఖరారు చేస్తారు అని అంటున్నారు. ఆమెను ఆ పదవిలోకి తెచ్చాక కేంద్ర మంత్రి వర్గ విస్తరణను చేపడతారు అని కీకలమైన ఆర్థిక శాఖను తమ మనసులో ఉన్న ఒక నాయకుడికి అప్పచెబుతారని అంతే కాకుండా మంత్రివర్గంలో మార్పులు చేర్పులూ చేస్తారు అని అంటున్నారు. మొత్తానికి కాబోయే బీజేపీ ప్రెసిడెంట్ నిర్మలమ్మ అన్నది హస్తిన వర్గాల భోగట్టా. భారతీయ జనతా పార్టీ కొత్త అధ్యక్షురాలిగా ఒక మహిళ ఈసారి స్వాతంత్ర దినోత్సవం నాటికి జెండా ఎగరేస్తారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# చిత్తూరులో జగన్ టూరుకు ఓకే.. కండీషన్స్ అప్లై!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 9న మాజీ సీఎం జగన్ చిత్తూరు జిల్లా పర్యటనకు పోలీసులు అనుమతిచ్చారు. కానీ, కొన్ని షరతులు విధించారు. దీంతో మరో రెంటపాళ్ల ఎపిసోడ్ పునరావృత్తమవుతుందా? అనే చర్చ జరుగుతోంది. ఈ నెల 9న చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో తోతాపురి మామిడి రైతులను పరామర్శించేందుకు మాజీ సీఎం జగన్ పర్యటించనున్నారని, అనుమతి ఇవ్వాలని వైసీపీ పోలీసులకు దరఖాస్తు చేసింది. జగన్ పర్యటన సందర్భంగా పది వేల మంది రైతులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా ఆ లేఖలో వైసీపీ కోరింది.వైసీపీ వినతి మేరకు మాజీ సీఎం జగన్ పర్యటనకు పోలీసులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే 10 వేల మంది వస్తారని వైసీపీ విన్నవించగా, కేవలం 500 మంది మాత్రమే రావాలని పోలీసులు తెలిపారు. మార్కెట్ యార్డులో స్థలం తక్కువగా ఉన్నందున పది వేల మందికి అవకాశం లేదని తెలిపారు. అదేసమయంలో ర్యాలీలు, రోడ్ షోలు చేయకూడదని షరతు విధించారు. దీంతో వైసీపీ ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.గత పర్యటనల్లో చోటుచేసుకున్న దుర్ఘటన నేపథ్యంలో మాజీ సీఎం పర్యటనకు షరతులు విధించినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే మాజీ సీఎం జగన్ ఎక్కడకు వెళ్లినా వైసీపీ భారీ సంఖ్యలో జనసమీకరణ చేస్తూ బల ప్రదర్శన చేస్తోందని అంటున్నారు. గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లిన నుంచి జనంలో తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదన్న సంకేతాలిలిస్తున్నారు మాజీ సీఎం జగన్. గత నెల 18న రెంటపాళ్ల పర్యటనలో కూడా ఇదే విధంగా వందలాది కార్లు, వేల మంది కార్యకర్తలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.తాడేపల్లి నుంచి రెంటపాళ్లకు సుమారు 110 కిలోమీటర్ల దూరం ఉంటే దాదాపు పది గంటల పాటు ప్రయాణించారు. అడుగడుగునా కార్యకర్తలు గుమికూడా జగన్ కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో పర్యటన ఆలస్యమైందని అప్పట్లో వైసీపీ వివరణ ఇచ్చింది. అయితే ఈ పర్యటనలో మూడు కార్లు, వంద మందికి మాత్రమే పోలీసులు అనుమతిచ్చారు. భారీ జన సమూహం ఉండకుండా చూసేందుకు సెక్షన్ 30 అమలు చేయడంతోపాటు రెంటపాళ్ల వెళ్లే మార్గంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అయితే వైసీపీ నేతలు ఈ చెక్ పోస్టులు తొలగించడంతో కేసులు నమోదు చేశారు. ఇదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీ చేశారన్న కారణంగా గుంటూరు జిల్లాకు చెందిన సుమారు 113 మందిపై కేసులు నమోదు చేశారు.

మరోవైపు ఇదే తరహాలో నెల్లూరు పర్యటనకు జగన్ వ్యూహం రచించగా, ర్యాలీకి అవకాశం లేకుండా పోలీసులు అనుమతించడంతో ఆ పర్యటనను మాజీ సీఎం జగన్ రద్దు చేసుకున్నారు.

ఇక చిత్తూరులోనూ భారీ ర్యాలీగా మామిడి యార్డుకు వెళ్లాలని జగన్ ప్లాన్ చేస్తున్నారు. అందుకే పది వేల మందికి అనుమతి ఇవ్వాలని ముందుగా దరఖాస్తు చేశారు. అయితే గత పర్యటనలను గుర్తు చేస్తూ పోలీసులు కేవలం 500 మందికి మాత్రమే అనుమతిచ్చారు. దీంతో వైసీపీ ఎలాంటి వ్యూహం అమలు చేస్తుందనే ఆసక్తి కనిపిస్తోంది. ఏది ఏమైనా జగన్ పర్యటనకు పోలీసులు అనుమతించడంతో వైసీపీ భారీ ప్రదర్శనకు రంగం సిద్ధం చేస్తోందని అంటున్నారు.

# ప్రపంచంలో టాప్ 100 ఉత్తమ ఆహార నగరాల్లో హైదరాబాద్ కు చోటు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మహానగరం మరో ఘనతను సాధించింది. ప్రపంచంలోని టాప్ 100 ఉత్తమ ఆహార నగరాల జాబితాలో హైదరాబాద్ కు చోటు దక్కింది. టేస్ట్ అట్లాస్ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ వంద నగరాల జాబితాను ప్రకటించింది. ఇందులో హైదరాబాద్ మహానగరం టాప్ 50వ స్థానాన్ని సొంతం చేస్నుకోవటం విశేషం.స్థానిక ఆహారం మాత్రమే కాదు.. దేశీయ ఆహార ప్రియులకే కాదు.. అంతర్జాతీయ ఆహార ప్రియుల అవసరాల్ని తీర్చటం.. వారి మనసుల్ని దోచుకోవటంలో హైదరాబాద్ మరోసారి తానేమిటో రుజువు చేసుకుందని చెప్పాలి. నగర చరిత్ర.. భౌగోళిక స్థితిని ప్రతిబింబించేలా ఇక్కడ ఆహారం ఉండటం ఒక ప్రత్యేకత. సందర్భం ఏదైనా రుచులతో ముడిపడిన అనుబంధాల నగరంగా హైదరాబాద్ కు పేరుంది.ప్రాంతాలకు అతీతంగా అందరూ ఇష్టపడే హైదరాబాద్ బిర్యానీ మాత్రమే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల సంప్రదాయ రుచులు(కోస్తా.. రాయలసీమ.. తెలంగాణ.. ఉత్తరాంధ్ర) వీటికి తోడుగా ఉత్తరాది ఘుమఘుమలు.. ఇరానీ.. అరబ్బు.. మొఘల్.. పర్షియన్. టర్కిష్ రుచులు మాత్రమే కాదు.. ఇటాలియన్.. కాంటినెంటల్.. అమెరికా.. మెక్సికన్.. చైనీస్ వంటకాలు నగరం మొత్తాన్ని ఘుమఘుమలాడిస్తూ ఉంటాయి.వీటికి తోడు హలీమ్.. ఇరానీ చాయ్.. ఉస్మానియా బిసెట్.. డబుల్ కా మిఠా ఇలా చెబుతూ పోతే.. వైవిధ్యభరితమైన ఆహార జాబితా భారీగానే ఉంటుంది. ఈ కారణంగా హైదరాబాద్ మహానగరం ఫుడ్ ప్యారడైజ్ గా అభివర్ణిస్తారు. దేశం ఏదైనా.. రుచి మరేదైనా.. అందరికి అందుబాటులో ఉండే రుచులు.. వారి మనసుల్ని దోచేలా ఉండటమే కాదు.. అందుబాటు ధరల్లో ఉండటం మరో ప్రత్యేకతగా చెప్పాలి. ఏమైనా గ్లోబల్ జాబితాలో హైదరాబాద్ టాప్ 50లో నిలవటం తెలుగు వారందరికి గర్వకారణమే.

# వివేకా కేసు.. కథ కంచికి చేరనట్లేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** కథ కంచికి.. మనం ఇంటికి అంటే ఏ కథకైనా ఓ ముగింపు ఉంటుందని అర్థం.. కానీ, తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు మాత్రం కంచికి చేరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హత్య జరిగి దాదాపు ఆరున్నర ఏళు పూర్తయినా దర్యాప్తు సంస్థలు విచారణ ముగించకపోవడంతో నిందితులు తప్పించుకోడానికి మార్గం చూపుతున్నట్లు అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హత్య కేసు విచారణను పూర్తి చేసి నిందితులను శిక్షించాలని హతుడి కుమార్తె వైఎస్ సునీత చాలా కాలం న్యాయపోరాటం చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నారు. కానీ, అసలు నిందితులు ఎవరో? ఇప్పటికే గుర్తించలేదని అంటున్నారు. దీంతో నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయా? నిందితులకు అనుకూలంగా ఎవరు పనిచేస్తున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కాలంలో చేస్తున్న వ్యాఖ్యలతో వివేకా కేసుపై మళ్లీ చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగానే వివేకా హత్య జరిగింది. అయితే అప్పట్లో ఎన్నికలు ఉండటంతో ఈ కేసులో చంద్రబాబు ముందుకు వెళ్లలేకపోయారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇక ఏడాది క్రితం చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవడంతో వివేకా కేసు దర్యాప్తు కొలిక్కి వస్తుందని అంతా భావించారు. అయితే ఏడాది అయినా ఇంకా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండటంతో కేసు దర్యాప్తు ముందుకు సాగకుండా ఎవరైనా అడ్డుకుంటున్నారా? అనే అనుమానాలు ఎక్కువవుతున్నాయని అంటున్నారు.వివేకా కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోడానికి వీలు లేకుండా పోయింది. అయితే గత ప్రభుత్వంలో సీబీఐకి సహకరించలేదన్న కారణంతో దర్యాప్తులో పురోగతి కనిపించలేదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వం సీబీఐకి సహకరించే వీలున్నా, రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన టీడీపీ మద్దతుతో కేంద్రంలో బీజేపీ అధికారం చలాయిస్తున్నా, వివేకా కేసు దర్యాప్తునకు ఫుల్ స్టాప్ పడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు.అయితే, ఇటీవల తరచూ తన పర్యటనల్లో వివేకా కేసును ప్రస్తావిస్తున్న చంద్రబాబు.. అప్పట్లో తననే ఏమార్చారని, ఇప్పటికీ తప్పించుకు తిరుగుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో వివేకా కేసులో నిందితులకు సహకరిస్తున్న వారిపై చంద్రబాబు పరోక్షంగా ఒత్తిడి చేస్తున్నారా? అని సందేహిస్తున్నారు. వివేకా కేసులో కీలక నిందితులు తన ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేసేలా వ్యవహరిస్తుండటాన్ని సీరియస్గా పరిగణిస్తున్న సీఎం.. కేసును కొలిక్కి తెచ్చి నిందితులను అరెస్టు చేయించాలనే ఆలోచనలో ఉన్నట్లు భావిస్తున్నారు.

ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను డైల్యూట్ చేయాలన్న రాజకీయ వ్యూహంతో ఆయనకు సహకరిస్తున్న కేంద్ర పెద్దలకు కూడా తాను వివేకా కేసును సీరియస్ గా తీసుకున్నట్లు సంకేతాలివ్వాలని సీఎం చంద్రబాబు పదేపదే ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నట్లు చెబుతున్నారు. వివేకా కేసును పరిష్కరించి నిందితులను అరెస్టు చేయిస్తానని సీఎం చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. వివేకా కుమార్తె సునీత కూడా చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న కొద్దిరోజులకే ఆయనను కలిశారు. అయితే ఏడాది అయినా ఎటువంటి పురోగతి లేకపోవడం, ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వానికి చికాకు తెప్పించేలా వ్యవహరిస్తుండటంతో జగన్ ను ఆత్మరక్షణలోకి నెట్టే వ్యూహంతో చంద్రబాబు మాజీ మంత్రి వివేకా హత్య కేసును మళ్లీ తెరపైకి తెస్తున్నారని అంటున్నారు. దీంతో ఇప్పటికైనా వివేకా కేసు కథ కంచికి చేరుతుందా? అని అంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# ఆపద వస్తే కానీ 'కంగన'కు తత్త్వం బోధపడలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:** హిమాచల్ ప్రదేశ్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. ప్రాణనష్టంతో పాటు అపారమైన ఆస్తినష్టం వాటిల్లింది. ఈ విపత్కర పరిస్థితుల్లో మండీ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీ, ప్రముఖ సినీ నటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వరదల అనంతరం బాధితులను పరామర్శించడానికి వచ్చిన కంగన మాట్లాడుతూ "నా దగ్గర నిధులు లేవు, నేనేం కేంద్ర మంత్రినీ కాను. అయినా కేంద్రం నుంచి సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నాను," అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. "ఒక ఎంపీగా సహాయ చర్యల్లో పాల్గొనడానికి ఆమెకు ఎంతవరకు అవకాశం ఉంది?", "ఇలాంటి సమయాల్లో ఎంపీలు తమ బాధ్యతల నుండి దూరంగా ఉండొచ్చా?" అనే ప్రశ్నలు స్థానిక ప్రజలలో, రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**విపత్తులలో ఎంపీల బాధ్యత ఏంటి?**

ప్రజా ప్రతినిధిగా ఎంపీకి నేరుగా విపత్తు సహాయ నిధులను విడుదల చేసే అధికారం లేకపోయినా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి సహాయం తీసుకురావడం, బాధిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించి బాధితుల పరిస్థితిని అర్థం చేసుకోవడం, మానవీయ హితబద్ధతతో స్పందించడం ఒక పార్లమెంటేరియన్ ప్రధాన బాధ్యతగా పరిగణించబడుతుంది.

**కాంగ్రెస్పై కంగనా విమర్శలు**

కంగనా తన పర్యటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇలాంటి విపత్తులకు కారణమైన వారు ఇప్పుడు ముఖం దాచుకుంటున్నారు. అవినీతికి పాల్పడ్డ వారే ఈ పరిస్థితికి కారకులు" అని ఆమె మండిపడ్డారు. అంతేకాకుండా "రాబోయే 20 ఏళ్లలో హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం అసాధ్యం," అంటూ రాజకీయ వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయ విమర్శల మధ్య 'ప్రజా బాధ్యత' చర్చ**

విపత్తు సమయంలో ప్రజలకు సహాయంగా ఉండాల్సిన కీలక సమయంలో ఎంపీ కంగనా రాజకీయ విమర్శలతో పక్కదోవ పట్టించడం, బాధితులపై పూర్తి దృష్టి కేంద్రీకరించకపోవడం మీద అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విపత్తు సమయంలో ప్రభుత్వాల సామర్థ్యాలు, ప్రతినిధుల స్పందన, సహాయ చర్యల్లో సమగ్రత వంటి అంశాలు ఎప్పుడూ చర్చనీయాంశాలే.కంగనా పర్యటనను కాంగ్రెస్ నాయకులు రాజకీయ నాటకంగా అభివర్ణిస్తున్నారు. "ఇంతకాలం ఎక్కడున్నారు? ఇప్పుడు ప్రజా ఆగ్రహం పెరగడంతో పర్యటనలు ప్రారంభించారా?" అని ప్రశ్నిస్తున్నారు. కంగనా చెప్పిన మాటల్లో నిజం లేకపోలేదు. ఆమెకు నిధుల నియంత్రణ శక్తి ఉండకపోవచ్చు. కానీ నిజమైన ప్రజా ప్రతినిధి కష్టకాలంలో కనిపిస్తా. తన శక్తి మేరకు ప్రజలకు అండగా ఉంటాడు. ప్రజల దృష్టిలో కేవలం సహాయం తెచ్చే మేధావిగా కాదు, మానవీయంగా స్పందించే నాయకుడిగా ఉండాలన్నది ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో కంగనా మాటలకన్నా చర్యలే ముఖ్యం అనేది మండీ ప్రజల అభిప్రాయం.

## కుక్కను ఢీకొంటే వందేభారత్ ట్రైన్ దెబ్బ తినటమా?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ ప్రధానమంత్రి కలల పంటగా చెప్పే వందే భారత్ గురించి..దాని ప్రత్యేకత గురించి స్పెషల్ గా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దేశంలోనే అత్యంత వేగంగా పరుగులు తీసే రైలుగా వందే భారత్ కు ఉన్న గుర్తింపు తెలిసిందే. ఈ రైలు ఇస్పెషల్స్ చాలానే ఉన్నా.. దానికి సంబంధించి అప్పుడప్పుడు బయటకు వచ్చే అంశాల్ని చూసినప్పుడు అవాక్కు కాక తప్పదు. తాజాగా చోటు చేసుకున్న ఉదంతం గురించి తెలిస్తే.. ఔరా అనుకోకుండా ఉండలేం.విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు బాపట్ల జిల్లా చీరాల రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం సాయంత్రం కుక్కను ఢీ కొంది. సాధారణంగా రైళ్లు కుక్కల్ని మాత్రమే కాదు.. ఎద్దులు..బర్రెలు లాంటి భారీ జంతువుల్ని ఢీకొట్టే ఉదంతాల గురించి తెలిసిందే. ఆ సందర్భంలో సదరు రైలు ముందు భాగానికి జరిగే నష్టం పెద్దగా ఉండదు. కానీ.. తాజా ఉదంతం మరీ సిల్లీగా అనిపించక మానదు.ఎందుకుంటే.. చీరాల రైల్వే స్టేషన్ వద్ద కుక్కను ఢీ కొన్న వందేభారత్ ట్రైన్.. కాస్త దూరం వెళ్లి ఆగిపోయింది. దీనికి కారణం.. కుక్కను ఢీ కొన్న వేళ.. ఫ్రెజర్ బాక్సును బలంగా తాకటంతో శునకం కళేబరం ఫ్రంట్ భాగం లో ఇరుక్కుపోయింది .దీంతో.. ట్రైన్ కాస్త దూరం వెళ్లి ఆగిపోయింది. దీంతో.. చెన్నైలోని నిపుణుల సలహా మేరకు రైల్వే సిబ్బంది రిపేర్లు చేయటంతో రైలు ముందుకు కదలింది. ఈ ఉదంతాన్ని చూసిన ప్రత్యక్ష సాక్ష్యులు మాత్రం వందే భారత్ రైలు మరీ ఇంత సున్నితమా? అంటూ అవాక్కు అవుతున్న పరిస్థితి.మరో ఉదంతంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళుతున్న వందే భారత్ ట్రైన్ ను ఎద్దును ఢీ కొంది. పట్టాల మీదకు అడ్డంగా వచ్చిన ఎద్దును..వేగంగా వెళుతున్న వందే భారత్ రైలు ఢీ కొంది. ఈ ఉదంతంలో ఇంజిన్ ముందు ఉన్న క్యాటిల్ గార్డ్ కొంత భాగం విరిగిపోయింది. దీంతో.. రైలు కొన్ని నిమిషాల పాటు ఆగిపోయింది. మరమ్మత్తులు చేసిన తర్వాత యథావిధిగా పరుగులు తీసింది. ఏమైనా.. ఒకే రోజు వేర్వేరు ప్రదేశాల్లో ఒకేలాంటి పరిణామాలు చోటు చేసుకోవటం.. ఈ రెండు ఉదంతాల్లో వందేభారత్ ట్రైన్ దెబ్బ తినటం చర్చనీయాంశంగా మారింది. బర్రెను ఢీ కొన్న వేళ.. వందేభారత్ ముందు భాగం దెబ్బ తినటాన్ని అర్థం చేసుకోవచ్చు.కానీ. .కుక్కను ఢీ కొని కూడా ఆగిపోవటమే ఇప్పుడు వందే భారత్ మీద కొత్త అనుమానాలు వచ్చేలా పరిస్థితి ఉందన్న మాట బలంగా వినిపిస్తోంది.

## రిపోర్టు: వానల్లోనూ టూర్లకు సై.. జెన్ జీ లెక్కే వేరు



**హైదరాబాద్ పెన్ పవర్:** అందరిలా ఉంటే స్పెషల్ ఏముంటుంది? అందరికి అసౌకర్యంగా భావించే వేళల్లో టూర్లకు వెళ్లేటోళ్లు ఉంటారా? అంటే ఉంటారని చెబుతోంది తాజాగా విడుదలైన రిపోర్టు. సాధారణంగా టూర్లకు వెళ్లాలంటే వర్షాకాలంలో మక్కువ చూపరు. సౌకర్యంతో పాటు.. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండని రోజుల్లో వీలైనంతవరకు టూర్లకు ఫుల్ స్టాప్ పెడుతుంటారు.అయితే.. జెన్ జీ.. మిలీనియల్స్ మాత్రం అందుకు మినహాయింపుగా చెబుతోంది తాజా రిపోర్టు. వర్షాకాలంలో ఆహ్లాదకర వాతావరణాన్ని అస్వాదిస్తూ.. అందమైన ప్రదేశాల్ని చుట్టేసేందుకు అస్సలు వెనక్కి తగ్గట్లేదు. తక్కువ ఖర్చు.. రద్దీ లేని ప్రదేశాల్ని వారు ఎంపిక చేసుకుంటున్నారు. బ్యాక్ వాటర్స్ నుంచి వైల్డ్ లైఫ్ సఫారీలు.. బైకింగ్ ట్రయల్స్.. ఆధ్యాత్మిక ప్రదేశాల నుంచి ఆయుర్వేద చికిత్సల వరకు డిస్కౌంట్ ఫ్రైజ్ లలో లభిస్తున్న కారణంగా యూత్ టూర్లకు ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నట్లుగా థామస్ కుక్ చెబుతోంది.

మాన్ సూన్ టూర్లకు ఇటీవల కాలంలో ఆసక్తి పెరిగినట్లుగా చెబుతున్నారు. జెన్ జీ తో పాటు.. మిలీనియల్స్ .. దంపతులు.. ఉద్యోగుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని చెబుతున్నారు. మెట్రో నగరాలే కాకుండా టూ టైర్.. త్రీ టైర్ నగరాలను పర్యటించేందుకు ఆసక్తి చూపుతున్నారు. తక్కువ వ్యవధిలో పూర్తయ్యే ట్రిప్పుల మీద ఆసక్తి పెరుగుతోంది. వీకెండ్ లలో బయటకు వెళ్లటం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. వీకెండ్ టూర్లలో 46 శాతం పెరుగుదల కనిపించినట్లుగా క్లియర్ ట్రిప్ చెబుతోంది.గిరాకీ అనుగుణంగా విమాన ఛార్జీలు పెరుగుతున్నా.. హెూటల్ అద్దెలు మాత్రం పెరగకపోవటం కాస్త ఉపశమనంగా ఉన్నట్లు చెబుత్నారు. ఈ ఏడాది వానాకాలంలో పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంటున్న విషయాన్ని పలు పోర్టళ్లు చెబుతున్నాయి. గత ఏడాది వర్షాకాలంతో పోలిస్తే ఈ ఏడాది వర్షాకాలంలో విమాన టికెట్ల బుకింగ్ 25-30 శాతం పెరిగాయని.. పోర్ట్ బ్లెయిర్..తిరుపతి.. ఉదయ్ పుర్..కోయంబత్తూర్.. డెహ్రాడూన్ లాంటి ప్రదేశాలకు గిరాకీ పెరిగినట్లుగా చెబుతున్నారు. ఏమైనా రోటీన్ కు భిన్నంగా ఎంజాయ్ చేయటంతో జెన్ జీ.. మిలియనీల్స్ ముందుంటారని చెప్పక తప్పదు

## కొనసాగుతున్న రెంటపాళ్ల మంట.. మొత్తం 113 మంది వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్ గత నెలలో చేపట్టిన రెంటపాళ్ల పర్యటన మంటలు ఇంకా చల్లారలేదు. ఈ పర్యటనలో జగన్ అనుమతిలేకుండా ర్యాలీ నిర్వహించడంతోపాటు ముగ్గురి మరణానికి కారకులయ్యారన్న కారణంతో ప్రభుత్వం పలు కేసులు నమోదు చేస్తోంది. ఇప్పటికే గుంటూరు శివార్లలోని ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదానికి జగన్ కారు కారణమని గుర్తించిన పోలీసులు.. కారులో ప్రయాణించిన మాజీ సీఎం జగన్ తోపాటు మాజీ మంత్రులు, ఎంపీలపైనా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇక అనుమతి లేని ర్యాలీలో పాల్గొన్నారని, నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపిస్తూ తాజాగా మరో 113 మందిపై ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. నిందితుల జాబితాలో కీలక నేతల పేర్లు కూడా ఉండటం చర్చనీయాంశంగా మారింది.గత నెల 18న సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల గ్రామంలో వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే శాంతిభద్రతల దృష్ట్యా మాజీ సీఎం జగన్ కాన్వాయ్ లో ఉండే వాహనాలతోపాటు అదనంగా మరో మూడు వాహనాలకు వంద మంది నేతలు, కార్యకర్తలకు మాత్రమే పోలీసులు అనుమతిచ్చారు. కానీ, మాజీ సీఎం జగన్ తన నివాసం గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి ఆ రోజు ర్యాలీగా బయలు దేరారు. వందలాది కార్లు, వేల మంది కార్యకర్తలను వెంటబెట్టుకుని తాడేపల్లి నుంచి రెంటపాళ్ల వరకు భారీ ర్యాలీ చేశారు.దీంతో ఆ ర్యాలీకి అనుమతి లేదన్న కారణంగా పోలీసులు తాజాగా 113 మందిపై కేసులు నమోదు చేశారు. రెంటపాళ్ల పర్యటన సందర్భంగా పలు కేసులు నమోదు చేసిన పోలీసులు రోడ్డు ప్రమాదానికి కారణమన్న అభియోగంతో మాజీ సీఎం జగన్ పైన, పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న నేరంపై మాజీ మంత్రి అంబటి రాంబాబుపై గతంలోనే కేసులు నమోదు చేశారు. అయితే తాజాగా జగన్ పర్యటన వీడియోలను పరిశీలించి అనుమతి లేని ర్యాలీలో పాల్గొన్నారని జగన్ తోపాటు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేశ్ రెడ్డి, నంబూరు శంకరరావుతోపాటు వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాశ్ పై కేసులు నమోదు చేశారు.వాహనాలపై డీజే సౌండ్ సిస్టమ్ పెట్టడం, పాఠశాలలు, ఆస్పత్రులకు వెళ్లేవారికి ఇబ్బందులు కలిగించడం, సాధారణ జన జీవనానికి ఆటంకం కల్పించారనే కారణాలతో మొత్తం 113 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో వైసీపీతో తాడోపేడో తేల్చుకోవాలన్నట్లే ప్రభుత్వం చూస్తోందని అంటున్నారు. ఒకేసారి 113 మందిపై కేసులు నమోదు చేయడాన్ని వైసీపీ కూడా సీరియస్ గానే పరిగణిస్తోందని అంటున్నారు. ఈ కేసుల ద్వారా జగన్ పర్యటనలను అడ్డుకోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. కేసులకు భయపడేది లేదని తెగేసి చెబుతున్నారు.

# రూ.23 లక్షలకే దుబాయ్ గోల్డెన్ వీసా.. షరతులు వర్తిస్తాయి




**హైదరాబాద్ పెన్ పవర్:** యూఏఈ జారీ చేసే గోల్డెన్ వీసాలకు ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతర్జాతీయ వ్యాపారానికి ముఖద్వారంగా ఉంటున్న దుబాయ్ వైపు చూస్తున్న వారి సంఖ్య అంతకంతకూ ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. గోల్డెన్ వీసా జారీ చేసేందుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానానికి భిన్నంగా కొత్త తరహా గోల్డెన్ వీసా కార్యక్రమానికి తెర తీసింది దుబాయ్ ప్రభుత్వం.ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం స్థిరాస్తిలో కనీసం రూ.4.66 కోట్లు లేదంటే వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టే వారికి గోల్డెన్ వీసాను జారీ చేయటం తెలిసిందే. అందుకు భిన్నంగా కేవలం రూ.23.3 లక్షల ఫీజును చెల్లించటం ద్వారా జీవితకాలం చెల్లుబాటు అయ్యే గోల్డెన్ వీసాను పొందేందుకు వీలుగా కొత్త కార్యక్రమానికి తెర తీశారు. దీన్ని తొలుత భారత్.. బంగ్లాదేశీయులకు మాత్రమే జారీ చేస్తారు. తర్వాతి కాలంలో మిగిలిన దేశాలకు విస్తరించే వీలుందని చెబుతున్నారు.ఈ కొత్త వీసా కోసం రానున్న మూడు నెలల వ్యవధిలో ఐదు వేలకు పైనే భారతీయులు అప్లై చేసుకుంటారని చెబుతున్నారు. భారతీయులకు యూఏఈ గోల్డెన్ వీసా పొందేందుకు ఇదే సరైన సమయమని చెబుతున్నారు. దీని కోసం భారత్ లో రయాద్ గ్రూప్ అనే కన్సెల్టెన్సీని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. ఈ వీసా కోసం అప్లై చేసుకున్న వారి నేపథ్యాన్ని తొలుత తనిఖీ చేస్తారు.క్రిమినల్ రికార్డులు.. యాంటీ మనీలాండరింగ్ నేపథ్యంతో పాటు సోషల్ మీడియా ఖాతాల్ని సైతం తనిఖీ చేస్తారు. ఆర్థికం.. వాణిజ్యం.. సైన్స్.. స్టార్టప్.. ఉద్యోగ సేవల లాంటి మార్గాల్లో యూఏఈ మార్కెట్ కు వారు ఎలా ప్రయోజనం చేకూరుస్తారన్న అంశాన్ని పరిశీలిస్తారు. అనంతరం తుది నిర్ణయం కోసం ప్రభుత్వానికి అప్లికేషన్ ను పంపుతారు. గోల్డెన్ వీసా కోసం అప్లై చేసే వారు దుబాయ్ ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. వారు తమ స్వదేశంలో ఉంటూనే అనుమతి తీసుకోవచ్చు.ఈ వీసా పొందిన వారు తమ కుటుంబ సభ్యులను దుబాయ్ తీసుకెళ్లొచ్చు. అసిస్టెంట్లు.. డ్రైవర్లను నియమించుకునే వీలు ఉంటుంది. స్థానికంగా ఏదైనా వ్యాపారం.. ఉద్యోగం చేసుకునే వీలు ఉంటుంది. నామినేషన్ ఆధారిత వీసా జీవితకాలం చెల్లుబాటు అయ్యే వీలుంది. ఈ పైల్ ప్రాజెక్టును తొలుత భారత్.. బంగ్లాదేశ్ లో అమలు చేసి.. తర్వాతి కాలంలో చైనాతో పాటు ఇతర దేశాలకు విస్తరిస్తారని చెబుతున్నారు.

# ప్రాజెక్ట్ విష్ణు: భారత్ రక్షణ రంగంలో సరికొత్త శకం!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశం రక్షణ రంగంలో సరికొత్త చరిత్రను లిఖిస్తోంది. అత్యాధునిక హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో కీలకమైన "ప్రాజెక్ట్ విష్ణు"తో దేశం తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ కింద, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (%ణ=ణూ%) ఆధ్వర్యంలో 12 హైపర్‌సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నారు. భారత సైనిక బలగాలకు ప్రపంచ స్థాయి, వేగవంతమైన దాడి , రక్షణ సామర్థ్యాలను అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం.

**పాకిస్థాన్, చైనాకు దీటైన జవాబు**

ప్రాజెక్ట్ విష్ణు భారతదేశం చుట్టూ పెరిగిన భద్రతా సవాళ్లకు శక్తివంతమైన సమాధానంగా నిలుస్తోంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల నుంచి మాత్రమే కాకుండా బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి ఎదురయ్యే పరోక్ష సవాళ్లకు ప్రతిఘటనగా ఈ హైపర్‌సోనిక్ ఆయుధ శ్రేణులు రూపొందుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇది భారతదేశ రక్షణ వ్యూహంలో కీలకమైన ముందడుగు.

**హైపర్‌సోనిక్ టెక్నాలజీ అంటే ఏమిటి?**

హైపర్‌సోనిక్ ఆయుధాలు అంటే ధ్వని వేగం కంటే ఐదు రెట్లు అధిక వేగంతో ప్రయాణించగల ఆయుధాలు. అంటే ఇవి మాక్ 5 (సుమారు గంటకు 6,000 కి.మీ.) కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించగలవు. ప్రస్తుతం ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా మాత్రమే ఈ సాంకేతికతను అభివృద్ధి చేశాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ సాంకేతికతను సొంతం చేసుకొని నాలుగో దేశంగా నిలవనుంది, ఇది దేశానికి గర్వకారణం.

**ప్రాజెక్ట్ విష్ణులో భాగంగా అభివృద్ధి అవుతున్న ఆయుధాలు:**

**ET-LDHCM మిసైల్ :** ఇది మాక్ 8 వేగంతో ప్రయాణించే సామర్థ్యం కలిగి, 2,500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు.

హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ : ఇది సముద్ర యుద్ధనౌకలపై దాడి చేయగలదు. దీని పరిధి సుమారు 1,500 కిలోమీటర్లు.

హైపర్‌సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్: శత్రు దేశాల హైస్పీడ్ క్షిపణులను అడ్డుకునే ప్రత్యేక రక్షణ వ్యవస్థలు.

స్క్రామ్‌జెట్ ఇంజిన్లు: హైపర్‌సోనిక్ వేగాన్ని సాధించేందుకు ఉపయోగించే అత్యాధునిక ఇంజిన్ టెక్నాలజీ.

హైపర్‌సోనిక్ డ్రోన్లు, డికాయ్‌లు: శత్రు రాడార్‌లను తప్పించే క్లోక్ టెక్నాలజీతో రూపొందుతున్నాయి.

సముద్రం నుంచి, ఆకాశం నుంచి దాడికి సిద్ధం

ఈ ఆయుధాలు కేవలం భూమి ఆధారిత క్షిపణులకే పరిమితం కావు. %ణ=ణూ% నౌకల నుంచి, యుద్ధ విమానాల నుంచి ప్రయోగించగల హైపర్‌సోనిక్ వెర్షన్‌లను కూడా అభివృద్ధి చేస్తోంది. అంతేకాకుండా జలాంతర్గాముల నుంచి ప్రయోగించే వెర్షన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇది భారత సైనిక దళాల బహుముఖ సామర్థ్యాన్ని పెంచుతుంది.

**స్వదేశీ పరిజ్ఞానం.. భారత్ విజయ రహస్యం**

ఈ ఆయుధాలన్నీ 100% స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయన్నది ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. ఎలాంటి విదేశీ ఆధారత లేకుండానే అభివృద్ధి చెందుతున్న ప్రాజెక్ట్ విష్ణు, భారత రక్షణ స్వావలంబనకు అసలైన ఉదాహరణగా నిలుస్తోంది. ఇది "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యానికి అనుగుణంగా ఉంది.

**ఆసియాలో పవర్ బ్యాలెన్స్ మారనుంది!**

ప్రాజెక్ట్ విష్ణుతో భారతదేశం ఆసియాలో శక్తివంతమైన సైనిక శక్తిగా ఎదుగుతోంది. మాక్ 8 వేగంతో ప్రయాణించే ఆయుధాలు, శత్రు దేశాల అణు క్షిపణులను సైతం ముప్పు తిప్పలు పెడతాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఇలాంటి ఆయుధాలను అడ్డుకునే రక్షణ వ్యవస్థలు ఏ దేశంలోనూ లేవు, ఇది భారతదేశానికి వ్యూహాత్మక ఆధిక్యాన్ని ఇస్తుంది.భారత ప్రభుత్వం 2030 నాటికి పూర్తి స్థాయి హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థను సైన్యంలో ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. "ప్రాజెక్ట్ విష్ణు" ద్వారా సైనిక రంగాన్ని మార్చే విధంగా భారత్ ముందుకు సాగుతోంది. ప్రాజెక్ట్ విష్ణు ద్వారా భారత్ హైపర్‌సోనిక్ ఆయుధరంగంలో మైలురాయిని అధిగమిస్తోంది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు, దేశ భద్రతకు బలమైన పట్టుదల, స్వావలంబనకు సంకేతం. పాకిస్థాన్, చైనా వంటి శత్రు దేశాలపై మరింత ఒత్తిడిని సృష్టించే ఈ ఆయుధ వ్యవస్థలు, రాబోయే భవిష్యత్తులో భారతదేశానికి గ్లోబల్ మిలిటరీ సూపర్ పవర్‌గా ఎదగడానికి బలం చేకూరుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బెజవాడ రాజకీయం ఏక ఛత్రాధిపత్యమేనా.. !





**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ నాయకులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో ఆధిపత్యం, లేదా ఏక ఛత్రాధిపత్యంగా నాయకులు రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. సాధారణంగా ఎన్నిసార్లు గెలిచినా.. ఒకప్పుడు నాయకులు ప్రజలను పట్టించుకునేవారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యం వచ్చేవారు. అడపా దడపా మాత్రమే సొంత కార్యక్రమాలు చేసుకునేవారు. కానీ, రాను రాను ఈ పరిస్థితి మారిపోయింది. వరుసగా విజయాలు దక్కించుకున్న నాయకులతోపాటు 10 -15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న నేతలు ఏకఛత్రాధిపత్యంగా తమ నియోజకవర్గాల్లో రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా విజయవాడ వంటి రాజకీయ చైతన్యం ఉన్న నగరాల్లో ఈ తరహా పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుండడం విశేషం. విజయవాడ సెంట్రల్, అదేవిధంగా తూర్పు నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టిడిపి విజయం దక్కించుకుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం బిజెపి తరఫున సుజనా చౌదరి గెలిచారు. ఆయన సంగతి ఎట్లా ఉన్న.. విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో మాత్రం ఒకింత రాజకీయాల వేరేగా నడుస్తున్నాయని టిడిపిలోనే చర్చ జరుగుతోంది. మరీ ముఖ్యంగా సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజకీయాలు వేరేగా ఉన్నాయని టిడిపి నాయకులు చెబుతున్నారు. వాస్తవానికి బొండా ఉమా అంటే మాస్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తొలుత పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన 2014లో తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఆ క్రమంలోనే వైసీపీ నాయకులపై విరుచుకుపడడం ద్వారా చంద్రబాబు కనుసన్నల్లో పడ్డారు. దీంతో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. అయితే అది రాలేదు. తర్వాత 2019లో పరాజయం పాలయ్యారు. గత ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించారు. అయితే నియోజకవర్గంలో ఆయన ప్రజలకు చేరువ కాకపోవడంతో పాటు కీలక నాయకులకు కూడా ఆయన అందుబాటులో ఉండడం లేదన్నది ప్రస్తుతం చర్చగా మారింది.

అంతేకాదు పార్టీలో కూడా ఆయన సీనియర్లకు దూరంగా ఉండటం తనకు నచ్చింది చేసుకుంటూ వెళ్లడం అదేవిధంగా వ్యాపారాలు వ్యవహారాల్లో ఎక్కువగా కాన్సన్ట్రేట్ చేస్తున్నారని విమర్శలు పెరుగుతున్నాయి. ఇది సరికాదు అన్నది సీనియర్లే చెబుతున్న విషయం. ఇక తూర్పు నియోజకవర్గంలో 2014 నుంచి వరుసగా విజయాలు దక్కించుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చాలా సైలెంట్ గా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన కూడా పార్టీ నాయకులకు దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలు చేసుకుంటున్నారని ఎక్కువగా ఆయన అసలు నియోజకవర్గంలోనే ఉండడం లేదని చర్చ నడుస్తుంది. కీలకమైన విజయవాడలో బలమైన సామాజిక వర్గాలకు చెందిన ఇద్దరు ఇలా చేయటం వల్ల పార్టీకి ఇప్పటికిప్పుడు ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్తులో మాత్రం ఇబ్బందులు తప్పవని సీనియర్లు అంచనా వేస్తున్నారు. మరి వీరికి వీరు సరి చేసుకుంటారా లేకపోతే అధిష్టానం వీరిని సరిచేయాలా అనేది చూడాలి. ప్రస్తుతం చంద్రబాబు పిలుపు ఇచ్చిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈ రెండు నియోజకవర్గాలను ఇప్పటివరకు మొదలు కాలేదు. దీనిని బట్టి వారు ఏ మేరకు పార్టీకి అనుకూలంగా ఉన్నారు అనేది అర్థమవుతుంది. అయితే వారు పార్టీకి అనుకూలంగానే ఉన్నా.. సొంత ప్రనుల్లోనే ఎక్కువ సమయం పెట్టుకోవడం వల్ల విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# బాబు వద్దన్నా.. అమెరికా వెళ్లిన రఘురామ.. మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు అక్కడే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబు వార్నింగును ఐదుగురు టీడీపీ ఎమ్మెల్యేలు లైట్ తీసుకున్నారా? అనే చర్చ జరుగుతోంది. తానా సభలకు వెళ్లొద్దంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రం అమెరికా వెళ్లడంపై కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అంతా తప్పనిసరిగా పాల్గొనాలని అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశించారు. తానా సభలకు ముందే నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసి ఎవరైనా తానా, ఆటా అంటే తాట తీస్తానని వార్నింగ్ ఇచ్చారు సీఎం. అయితే సీఎం వ్యాఖ్యలతో దాదాపు 15 మంది ఎమ్మెల్యేలు తమ అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నా, ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రం తమ తానా పర్యటనకే మొగ్గు చూపారు. 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన తానా సభల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రత్యక్షం కావడం చర్చకు దారితీస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ధిక్కరించి తానా సభకు వెళ్లిన వారిలో ప్రముఖులు డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు ఉన్నారు. ఆయనతోపాటు నరసారావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు, చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ బాబు, నందిగామ, మైలవరం ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, వసంత కృష్ణప్రసాద్ అమెరికా వెళ్లారు. ఈ ఐదుగురిలో రఘురామ, వసంత కృష్ణప్రసాద్ వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. మిగిలిన ముగ్గురు తొలి నుంచి పార్టీలో ఉన్నప్పటికీ పార్టీ క్రమశిక్షణను అతిక్రమించి అమెరికా వెళ్లడమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.అమెరికా వెళ్లిన ఐదుగురు ఎమ్మెల్యేలు అధినేత నుంచి అనుమతి తీసుకున్నారా? లేదా? అనే సందేహం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేల విదేశీ పర్యటనతో ఐదు నియోజకవర్గాల్లో దాదాపు 15 రోజులు పాటు 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. దీంతో ఎమ్మెల్యేల విదేశీ పర్యటనపై పార్టీకి ముందే సమాచారం ఉండి ఉంటుందని అంటున్నారు.అయితే అధినేత ఆదేశాలను విస్మరించి ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్లడంపైనే అంతా చర్చించుకుంటున్నారు. సహజంగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యమిస్తారు. ఇక వ్యక్తిగతంగా క్రమశిక్షణకు విలువనిచ్చే డిప్యూటీ స్పీకర్ రఘురామ.. అసెంబ్లీని క్రమశిక్షణతో నడుపుతానని పలుమార్లు చెప్పారు. అలాంటి నాయకుడే అధినేత ఆదేశాలను కాదని అమెరికా వెళ్లడమేంటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అయితే రఘురామ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు ఉండటంతో 'తొలిఅడుగు' కార్యక్రమం కొనసాగుతోందని చెబుతున్నారు. కానీ, మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లోనే కార్యక్రమం కొనసాగడం లేదని అంటున్నారు.

# ఏఐ మేజిక్.. వందేళ్లకు పైనే బతికించేస్తుందట



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్దోళ్లను కలిస్తే.. నిండు నూరేళ్లు బతకాలన్న ఆకాంక్షను వ్యక్తం చేయటమే కాదు.. నూరేళ్లు బతకాలన్న దీవెనలు అందిస్తుంటారు. మనిషికి పూర్ణాయుర్ధాయం వందేళ్లుగా చెప్పటం తెలిసిందే. మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి మన దేశ ప్రజల సగటు జీవితకాలం 32 ఏళ్లు. మన దేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాల్లో మనిషి జీవితకాలం తక్కువగా ఉండేది. వైద్య రంగంలో చేపట్టిన పరిశోధనలు.. మార్పులు మనిషి జీవిత కాలాన్ని పెంచేలా చేశాయి.

రకరకాల వ్యాధులకు చెక్ పెట్టే టీకాలు అందుబాటులోకి రావటంతో మనలో ఆరోగ్యం పట్ల స్పృహ పెరిగింది. ప్రస్తుతం భారతీయుల సగటు జీవితకాలం 70 ఏళ్లు కాగా.. హాంకాంగ్.. దక్షిణ కొరియా ప్రజల సగటు జీవితకాలం 85 ఏళ్లుగా తేల్చారు. మరి.. రానున్న రోజుల్లో మనిషి జీవితకాలం ఎంతమేర పెరిగే వీలుంది? అన్నదిప్పుడు చర్చగా మారింది. శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం 'కృత్రిమమేధ' ఎంట్రీతో మనిషి జీవితకాలం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఒక అంచనా ప్రకారం 2030 నాటికి.. అంటే రానున్న ఐదేళ్లలో మనిషి జీవితకాలం మరింత పెరుగుతుందని చెబుతున్నారు. కొందరు మనిషి ఆయుర్దాదం 150ఏళ్లకు పెరుగుతుందని చెప్పినా.. అంత కాకున్నా.. వందేళ్లకు పైనే హాయిగా జీవించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆధునిక వైద్యం అందుబాటులోకి రావటం.. కృత్రిమమేధతో వైద్య రంగం మరింత దూసుకెళ్లే వీలుందని.. ఇవన్నీ మనిషి జీవితకాలాన్ని పెంచేందుకు సాయం చేస్తాయని చెబుతున్నారు.

శరీరంలోని క్రోమోజోముల చివరిభాగంలో ఉండే టెలోమియర్ల పొడుగు మయసు పెరిగే కొద్దీ తగ్గిపోతూ ఉంటుంది.ఈ ప్రక్రియను నిరోధించగలిగితే వృద్ధాప్యాన్ని జయించొచ్చు. సైడ్ ఎఫెక్టులు లేకుండా టెలోమియర్ల పొడుగు తగ్గిపోయే ప్రక్రియను నిరోధించేందుకు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇవి ఫలిస్తే మనిషి జీవితకాలం మరింత పెరుగుతోంది. ఇందుకు ఏఐ సాయం చేస్తుందని చెబుతున్నారు.

మనిషిలో వయసు పెరిగే ప్రక్రియను 2032 నాటికి ఏఐ నియంత్రిస్తుందన్న అంచనాలు ఉన్నాయి, అప్పటికి కృత్రిమమేధతో పని చేసే మెడికల్ నానోబోట్లు అందుబాటులోకి వస్తాయని.. ఎవరికైనా ఏదైనా రోగం వస్తే ఏఐ సాయంతో సమస్యను గుర్తించి.. మరమ్మత్తు చేస్తాయని చెబుతున్నారు. అంతేకాదు. మనిషి మెదడులోని సమాచారాన్ని కూడా బ్యాకప్ లా తీయటంలో ఏఐ సాయం చేస్తుందని చెబుతున్నారు అదే జరిగితే.. మనిషి భౌతికంగా లేకున్నా మానసికంగా చిరంజీవిగా మిగిలినట్లు చేయొచ్చని చెబుతున్నారు. మొత్తంగా అందుబాటులోకి వస్తున్న ఏఐతో.. మనిషి నూరేళ్ల కంటే ఎక్కువే బతికేసే పరిస్థితి.

# దేశం కోసం ఆడు... నా ఆరోగ్యం గురించి ఆలోచించొద్దు: ఆకాశ్ దీప్ సోదరి

- ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో 10 వికెట్లు పడగొట్టిన పేసర్ ఆకాశ్ దీప్
- ఈ ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న సోదరికి అంకితం
- తమ్ముడి విజయంపై సోదరి జ్యోతి సింగ్ భావోద్వేగ స్పందన
- తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నట్లు ఆమె వెల్లడి
- నా గురించి ఆందోళన పడకుండా దేశం కోసం ఆడమని చెప్పానన్న సోదరి
- తండ్రి, అన్నయ్య లేని లోటు తీరుస్తూ తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడని ఉద్వేగం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న సోదరి.. మరోవైపు దేశం కోసం ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన తమ్ముడు! ఇంగ్లాండ్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో భారత పేసర్ ఆకాశ్ దీప్ సాధించిన ఘనత, దాని వెనుక ఉన్న భావోద్వేగభరిత కథ ఇది. ఈ టెస్టులో 10 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఆకాశ్ దీప్, తన ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న తన సోదరి జ్యోతి సింగ్‌కు అంకితమిచ్చాడు. ఈ విషయంపై జ్యోతి సింగ్ స్పందిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు.

"ఆకాశ్ ప్రదర్శన దేశం గర్వపడేలా చేసింది. పది వికెట్లు తీయడం చూసి చాలా సంతోషపడ్డాను. ఈ కష్ట సమయంలో మా కుటుంబంలో ఆనందాన్ని నింపాడు" అని జ్యోతి సింగ్ తెలిపారు. తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నానని, కనీసం ఆరు నెలల చికిత్స అవసరమని వైద్యులు చెప్పినట్లు ఆమె వెల్లడించారు. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఎయిర్‌పోర్ట్‌లో కలిసినప్పుడు, "నా గురించి ఆందోళన పడొద్దు, దేశం కోసం బాగా ఆడు" అని మాత్రమే చెప్పానని ఆమె గుర్తుచేసుకున్నారు. మ్యాచ్ ముగిశాక ఆకాశ్ వీడియో కాల్‌లో మాట్లాడాడని, "కంగారు పడొద్దు, దేశం మొత్తం మనకు అండగా ఉంది" అని ధైర్యం చెప్పాడని జ్యోతి సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. "మా నాన్న, అన్నయ్య మరణించినప్పటి నుంచి తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడు. ఇలాంటి సోదరుడు ఉండటం చాలా అరుదు. అతను వికెట్ తీసినప్పుడల్లా మా వీధిలోని వారంతా చప్పట్లతో సంబరాలు చేసుకున్నారు" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మొదట తన అనారోగ్యం గురించి మీడియాలో మాట్లాడటం ఇష్టం లేకపోయినా, తనపై ప్రేమతో ఆకాశ్ భావోద్వేగానికి గురై ఈ అంకితం ఇచ్చాడని ఆమె వివరించారు.

# మాటతో కాదు ఆటతోనే సమాధానమిచ్చాడు.. గిల్ దెబ్బకు ఇంగ్లాండ్ జర్నలిస్ట్ మాయం







**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్ బాస్టన్ విజయం టీమిండియాలో జోష్ నింపింది. తొలి టెస్టులో ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో బరిలోకి దిగిన గిల్ సేన విజయంపై మ్యాచ్ కు ముందు వరకు ఎవరికీ పెద్దగా అంచనాలు లేవు. అందులో కూడా ఎడ్జ్ బాస్టన్ లో రికార్డ్స్ టీమిండియాకు ఘోరంగా ఉన్నాయి. 8 మ్యాచ్ ల్లో 7 మ్యాచ్ ల్లో ఓడిపోయి.. ఒక మ్యాచ్ డ్రా తో సరిపెట్టుకుంది. దీంతో మ్యాచ్ కు ముందు ఇంగ్లాండ్ జట్టు క్లియర్ ఫేవరేట్ గా బరిలోకి దిగింది. అయితే అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ టీమిండియా ఏకంగా 336 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించి ఇంగ్లాండ్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చింది.

రెండో టెస్టుకు ముందు గిల్ ను ఇంగ్లాండ్ జర్నలిస్ట్ తన ప్రశ్నతో ఓవరాక్షన్ చేశాడు. "ఇప్పటివరకు ఇండియా ఎడ్జ్ బాస్టన్ లో గెలవలేదు. మీ జట్టు గెలవగలదని మీరు అనుకుంటున్నారా.." అని అడిగాడు. విజయం తర్వాత గిల్ తన చమత్కారంతో జర్నలిస్ట్ పై సెటైర్ వేశాడు. గిల్ మాట్లాడుతూ.. " నా అభిమాన జర్నలిస్ట్ నాకు కనిపించడం లేదు. అతడిని నేను చూడాలేమో.." అని అన్నాడు. గిల్ మ్యాచ్ కు ముందు ఎలాంటి అసహనానికి గురవ్వలేదు. గెలిచిన తర్వాతే తనదైన శైలిలో సమాధానమిచ్చాడు.

"నేను గణాంకాలను లేదా చరిత్రను నమ్మను అని చెప్పాను. 50-60 సంవత్సరాల చరిత్రలో మేము 7 మ్యాచ్ లను (ఎడ్జ్ బాస్టన్ లో) వేర్వేరు కోర్సుల్లో ఆడాము. వేర్వేరు జట్లు ఇక్కడకు వచ్చాయి. ఇంగ్లాండ్ కు ఇక్కడికి వచ్చిన అత్యుత్తమ భారత జట్టు ఇదేనని నేను నమ్ముతున్నాను. వారిని ఓడించి ఇక్కడి నుండి సిరీస్ గెలవగల సామర్థ్యం మాకు ఉంది. మనం సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పోరాడుతూ ఉంటే, ఈ సిరీస్ గుర్తుంచుకోవలసిన సిరీస్ లలో ఒకటి అవుతుందని నేను భావిస్తున్నాను". అని గిల్ మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అన్నాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అత్యద్భుత బ్యాటింగ్‌కు తోడు ఆకాశ్ దీప్ (10/187) రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి పది వికెట్లతో కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో విజృంభించడంతో ఐదో రోజు, ఆదివారం ముగిసిన రెండో టెస్టులో 336 రన్స్ తేడాతో ఇంగ్లండ్‌పై అఖండ విజయం అందుకుంది. ఇండియా ఇచ్చిన 608 రన్స్ టార్గెట్ ఛేజింగ్‌లో ఓవర్‌నైట్ స్కోరు 72/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లిష్ టీమ్ 68.1 ఓవర్లలో 271 కే కుప్పకూలి చిత్తుగా ఓడింది. దాంతో ఇండియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1%-%1తో సమం చేసింది.

తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులు చేస్తే.. బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్ల నష్టానికి టీమిండియా 427 వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 271 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 430 పరుగులు చేసిన గిల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# బ్రాడ్‌మాన్ అసాధ్యమైన రికార్డ్ గిల్ బ్రేక్ చేస్తే చూడాలని ఉంది: సునీల్ గవాస్కర్









**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ తన తొలి సిరీస్ లోనే అత్యుత్తమ ఫామ్ తో చెలరేగుతున్నాడు. తన బ్యాటింగ్ తో గిల్ ప్రపంచ క్రికెట్ లో తన ఉనికిని చాటుతున్నాడు. కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి సిరీస్ లోనే వరుస సెంచరీలతో హోరెత్తించాడు. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 147 పరుగులు చేసిన గిల్.. ఆదివారం (జూలై 6) ఇంగ్లాండ్ తో ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతున్న రెండో టెస్టులో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్ లో 161 పరుగులు చేసి ఔరా అనిపించాడు. ఓవరాల్ గా తొలి రెండు టెస్టుల్లో గిల్ 585 పరుగులు చేయడం విశేషం. సిరీస్ లో మరో మూడో టెస్టులు మిగిలి ఉన్నాయి. మొత్తం 6 ఇన్నింగ్స్ ల్లో గిల్ మరో 390 పరుగులు చేయగలిగితే ఒక అసాధ్యమైన రికార్డ్ తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఒక టెస్ట్ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు డాన్ బ్రాడ్ మాన్ పేరిట ఉంది. 1930 యాషెస్ సిరీస్ లో ఇంగ్లాండ్ పై బ్రాడ్ మాన్ 974 పరుగులు చేసి ఒకే సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ ను తన పేరిట లిఖించుకున్నాడు. 95 సంవత్సరాలైనా ఈ రికార్డ్ ఇప్పటివరకు పదిలంగా ఉంది. బ్రాడ్ మాన్ రికార్డ్ గిల్ బ్రేక్ చేతే చూడాలని టీమిండియా దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ కోరుకుంటున్నాడు. గవాస్కర్ మాట్లాడుతూ.. "బ్రాడ్ మాన్ 974 పరుగుల రికార్డ్ గిల్ బ్రేక్ చేసి ఒకే సిరీస్ లో 1000 చేస్తే అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ ఈ రికార్డ్ బ్రేక్ చేయడం అసాధ్యమని భావిస్తున్నారు. కానీ గిల్ ఈ రికార్డ్ బ్రేక్ చేయగలిగితే చూడాలని ఉంది. లార్డ్స్ లో జరగబోయే మూడో టెస్టుల్లో గిల్ నా 774 పరుగుల రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయం. రికార్డ్స్ బద్దలు కొట్టడానికే ఉన్నాయి". అని గవాస్కర్ అన్నాడు.

# చీరలో సంయుక్తా.... ట్రెడిషనల్ టచ్‌తో గ్లామర్ ట్రీట్



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది



టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా, ఇప్పుడు తన గ్లామర్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బ్లష్ పింక్ కలర్ ఎంబ్రాయిడరీ చీరలో మెరిసిపోతూ, ట్రెడిషనల్ జ్వెలరీ, గజ్రాతో ఆమె లుక్‌కు ఫ్యాషన్ ప్రపంచం పాజిటివ్ గా రెస్పాండ్ అవుతోంది. ఈ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన చీర, బ్లౌజ్ డిజైన్, మేకప్ నుంచి హెయిర్ స్టైలింగ్ వరకు ప్రతీదీ మినిమలిస్టిక్‌గా ఉండేలా స్టైలింగ్ టీమ్ ప్లాన్ చేసింది. నాజూకు హావభావాలతో రిఫైన్‌డ్ మేకప్, మాయ చూపే చూపులతో సంయుక్తా ఎక్స్‌ప్రెషన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేసింది. సాధారణ చీరను కూడా ఓ కళాఖండంగా మార్చగలిగే టాలెంట్ ఆమె సొంతమని ఈ ఫోటోలు మరోసారి నిరూపించాయి.

అంతేకాదు, సంయుక్తా కెరీర్ పరంగా కూడా ఇప్పుడు సూపర్ పేస్‌లో ఉంది. నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ స్వయంభులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఇందులో ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్. ఈ సినిమాతో పాటు మలయాళ స్టార్ మోహన్ లాల్, హీరో రామ్‌తో కూడా ఓ భారీ సినిమాలో నటిస్తోంది. పలు భాషల్లో తన క్రేజ్ పెంచుకుంటున్న సంయుక్తా, ఒకవైపు కమర్షియల్ సినిమాలు చేస్తూ.. మరోవైపు నటనకు అవకాశమిచ్చే కంటెంట్ డ్రివన్ పాత్రలను కూడా ఎంచుకుంటోంది. ఇటీవలి కాలంలో శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాలకు కూడా ఆమె పేరు తెరపై వినిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ చూస్తే, ప్రతి లుక్‌తో ఫ్యాషన్ లవర్స్‌కి ప్రేరణనిచ్చేలా ఉంటోంది. ఈ ఫోటోషూట్‌తో మరోసారి ఆమె అందం, అభిరుచి, ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంది.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com